విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



# మనవార్త

ప్రజాగళానికి అక్షర రూపం


MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Telangana | సంపుటి:1, సంచిక:103 | volume: 1, Issue:103 | మంగళవారం 11 నవంబర్ 2025 పేజీలు : 8 వెల : 3.00


## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక పోలింగ్‌కు రంగం సిద్ధం




- డ్రోన్లతో భద్రతా పర్యవేక్షణ – ఆర్వీ కర్ణన్...
- ప్రతి అభ్యర్థికి ఒకే పోలింగ్ ఏజెంట్ పాస్...

హైదరాబాద్ : జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉపఎన్నిక పోలింగ్‌కు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. మంగళవారం ఉదయం నుంచి పోలింగ్ ప్రారంభం కానుండడంతో, ఎన్నికల సంఘం యంత్రాంగం బూత్‌ల వద్ద ఏర్పాట్లను పూర్తి చేసింది. యూసుఫ్‌గూడలోని డీఆర్‌సీ సెంటర్‌లో ఈవీఎంల కేటాయింపు కార్యక్రమం జరగ్గా, సాయంత్రం లోపు ఎన్నికల సిబ్బంది తమ తమ పోలింగ్ స్టేషన్లకు చేరుకుంటారు. పోలింగ్ ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్ స్వయంగా పరిశీలించారు. భద్రతా విషయంలో ఏ చిన్న లోపం జరగకుండా, ఈసారి ప్రత్యేకంగా డ్రోన్ల సహాయంతో పోలింగ్ ప్రాంగణాల పర్యవేక్షణ నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఓటింగ్ ప్రక్రియ పారదర్శకంగా ఉండేందుకు చర్యలు తీసుకున్నామని, ప్రతి అభ్యర్థికి ఒక్కో పోలింగ్ ఏజెంట్ పాస్ మాత్రమే జారీ చేశామని తెలిపారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ వర్గాలు, ఓటర్లలో భారీ ఆసక్తి నెలకొంది. కాంగ్రెస్, బీఆర్‌ఎస్, బీజేపీ మూడు పార్టీలు గెలుపుపై విశ్వాసం వ్యక్తం చేస్తున్నాయి. ప్రచార యుద్ధం ముగిసిన నేపథ్యంలో, ఓటర్లు ఏ పార్టీకి మద్దతు తెలుపుతారన్నది ఆసక్తికర ప్రశ్నగా మారింది. రేపటి పోలింగ్ శాంతియుతంగా జరిగేందుకు పోలీసులు పకడ్బందీ బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలింగ్ పూర్తయ్యాక ఈ నెల 14న ఓట్ల లెక్కింపు జరగనుండగా, ఫలితాలు వెలువడేంత వరకు జూబ్లీహిల్స్ రాష్ట్ర రాజకీయాల హాట్‌స్పాట్‌గా నిలవనుంది.

## దేశ రక్షణ స్వావలంబనకు

### డీపీఎస్‌యూలు శక్తివంతమైన స్తంభాలు : రాజ్‌నాథ్

- ఢిల్లీలో ఆధునిక డీపీఎస్‌యూ భవన్ ప్రారంభం...
- రక్షణ ఉత్పత్తి 1.51 లక్ష కోట్లకు – 71.6% వాటా డీపీఎస్‌యూలదే...
- ఆపరేషన్ సిందూర్‌లో డీపీఎస్‌యూ ప్లాట్‌ఫార్మ్‌ల ప్రతిభకు ప్రశంస...




ఢిల్లీ : దేశ రక్షణ రంగంలో స్వావలంబనను బలోపేతం చేసే దిశగా రక్షణ శాఖ పెద్ద అడుగు వేసింది. అగ్రశ్రేణి సదుపాయాలతో నిర్మించిన డీపీఎస్‌యూ భవన్ను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఢిల్లీలో ప్రారంభించారు. అనంతరం డిఫెన్స్ పబ్లిక్ సెక్టార్ యూనిట్స్ డీపీఎస్‌యూ పనితీరును సమీక్షిస్తూ సమీక్ష సమావేశం నిర్వహించారు. దేశీయ రక్షణ ఉత్పత్తి ప్రగతిపై మాట్లాడిన రాజ్‌నాథ్ సింగ్, భారత్ 2024–25 ఆర్థిక సంవత్సరంలో 1.51 లక్ష కోట్ల విలువైన రక్షణ ఉత్పత్తిని సాధించిందని తెలిపారు. ఇందులో 71.6% ఉత్పత్తి డీపీఎస్‌యూలు అందించడంపై సంతృప్తి వ్యక్తం చేశారు. మన 16 డీపీఎస్‌యూస్ దేశ రక్షణ స్వావలంబనకు శక్తివంతమైన స్తంభాలుగా నిలుస్తున్నాయి అని పేర్కొన్నారు.దేశీయ రక్షణ తయారీ సామర్థ్యంపై నమ్మకం పెంచడంలో, ఆపరేషన్ సిందూర్ వంటి కీలక ఆపరేషన్లలో డీపీఎస్‌యూలు చూపిన ప్రతిభ దేశీయ ప్లాట్‌ఫార్మ్‌ల నాణ్యతను రుజువు చేసిందని మంత్రి తెలిపారు. స్వదేశీ రక్షణ తయారీలో నూతన సాంకేతికత, ఆయుధ వ్యవస్థలు, యుద్ధ సామగ్రి అందుబాటును పెంచే విధానంలో డీపీఎస్‌యుల పాత్ర అసాధారణమన్నారు. అత్యాధునిక మౌలిక సదుపాయాలతో నిర్మించిన కొత్త డీపీఎస్‌యూ భవన్, రక్షణ సంస్థల మధ్య సమన్వయం, పరిశోధన–అభివృద్ధి, ఉత్పత్తి సామర్థ్య అభివృద్ధికి కేంద్ర బిందువుగా పనిచేయనున్నట్లు పేర్కొన్నారు. డీపీఎస్‌యూ ఉద్యోగులు, శాస్త్రవేత్తలు, ఇంజనీర్ల కృషిని ప్రశంసించిన రాజ్‌నాథ్, “వారి అంకితభావమే దేశ రక్షణ స్వావలంబన దిశగా మమ్మల్ని ముందుకు తీసుకెళ్తోంది” అన్నారు.

## తెలంగాణ సాహితీ శిఖరం నేలకూలింది



- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి...

హైదరాబాద : ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ ఆకస్మిక మరణం పట్ల ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర గీతం “జయ జయహే తెలంగాణ” రచించిన అందెశ్రీ మరణం, రాష్ట్ర సాహితీ లోకానికి తీరని లోటు అని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో ప్రజల హృదయాలను తాకి, విప్లవ జ్వాలను రగిలించిన జయ జయహే తెలంగాణ గేయం కోట్లాది మంది గొంతుకగా నిలిచిందని సీఎం రేవంత్ గుర్తుచేశారు. స్వరాష్ట్ర సాధనలో ప్రజలకు చైతన్యం నింపడంలో అందెశ్రీ కవిత్వం ప్రత్యేక పాత్ర పోషించిందని కొనియాడారు. అందెశ్రీతో తనకున్న అనుబంధాన్ని కూడా ముఖ్యమంత్రి స్మరించుకున్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర గీతానికి కొత్త స్వర రూపకల్పనలో ఆయనతో పంచుకున్న ఆలోచనలు, సహకారం తనకు ప్రత్యేకమైన అనుభూతి కలిగించిందని తెలిపారు. “తెలంగాణ సాహితీ శిఖరం కూలిపోయిన భావన కలుగుతోంది. స్వరాష్ట్ర సాధనలో, జాతి చైతన్యంలో అందెశ్రీ చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయి” అని ముఖ్యమంత్రి అభివర్ణించారు. అందెశ్రీ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించిన రేవంత్, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## మాట్రిమోని వెబ్‌సైట్లు, యాప్స్ పేరుతో మోసాలు పెరుగుతున్నాయ్




- అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేసిన తెలంగాణ పోలీసులు...

హైదరాబాద్ : వివాహ పరిచయాల పేరుతో ఆన్‌లైన్‌లో జరుగుతున్న మోసాలు, వలపులు మరింత పెరుగుతున్న నేపథ్యంలో తెలంగాణ పోలీసులు ప్రజలకు అప్రమత్తం కల్పించారు. మాట్రిమోని వెబ్‌సైట్లు, మొబైల్ యాప్స్, సోషల్ మీడియా వేదికగా నమ్మకాన్ని దోపిడీ చేస్తున్న మోసగాళ్ల గురించి స్పష్టమైన సూచనలు, జాగ్రత్తలు సూచిస్తూ పోలీసులు ప్రత్యేక అవగాహన పోస్టర్‌ను విడుదల చేశారు. ఆన్‌లైన్ పరిచయాల ద్వారా తమను డాక్టర్లు, ఉద్యోగస్తులు, విదేశాల్లో స్థిరపడినవారిగా చెప్పుకుంటూ మోసగాళ్లు బలహీన భావోద్వేగాలను ఉపయోగించుకొని డబ్బులు వసూలు చేస్తున్న కేసులు పెరుగుతున్నాయని పోలీసులు హెచ్చరించారు. ఒకే దేశం, ఒకే మతం, ఒకే రాష్ట్రం అనే పేర్లతో నమ్మకం పెంచి%ా% అనంతరం అబద్ధపు కథలు చెప్పి డబ్బులు అడగడం, విలువైన వస్తువులు పంపించమని ఒత్తిడి చేయడం వంటి ఘటనలు నమోదవుతున్నాయని తెలిపారు. వధూవర పరిచయాల యాప్‌లలో వ్యక్తిగత వివరాలు పంచే ముందు వినియోగదారులు తప్పనిసరిగా ధ్రువీకరణ చేసుకోవాలని, వ్యక్తిగత ఫోటోలు, ఆధార్, బ్యాంక్ వివరాలు వంటి సున్నితమైన సమాచారం ఎవరికీ ఇవ్వొద్దని పోలీసులు సలహా ఇచ్చారు. సందేహాస్పద ప్రొఫైళ్లపై వెంటనే రిపోర్ట్ చేయాలని సూచించారు. ఆన్‌లైన్‌లో పరిచయం అయిన వ్యక్తిని ప్రత్యక్షంగా కలిసే ముందు కుటుంబ సభ్యుల పరిశీలన ఉండాలని, హఠాత్తుగా ప్రేమ, పెళ్లి, విదేశీ పంపిణీ వంటి ప్రతిపాదనలపై అప్రమత్తంగా ఉండాలని పోలీసులు స్పష్టం చేశారు. మోసగాళ్లకు అవకాశం ఇవ్వకుండా, మోసపోయిన వెంటనే 1930 హెల్ప్‌లైన్ లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు. సామాజిక మాధ్యమాల వేదికగా వేగంగా వ్యాపిస్తున్న ఈ మ్యాట్రిమోని–లవ్ స్కామ్‌లపై ప్రజలు అప్రమత్తత పాటించాల్సిన అవసరం ఉందని తెలంగాణ పోలీసులు పేర్కొన్నారు.

## అందెశ్రీతో సమావేశ ఫోటోలు షేర్ చేసిన సీఎం రేవంత్

- మరణం పట్ల వ్యక్తపరచిన తీవ్ర దిగ్భ్రాంతి...



హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర గీతం “జయ జయహే తెలంగాణ”కు సంగీత స్వరాల ప్రస్థానంలో కలిసి పనిచేసిన సందర్భాలను గుర్తుచేసుకుంటూ%ా% కవి, రచయిత అందెశ్రీ మృతి పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గాఢమైన బాధ వ్యక్తం చేశారు. ఈ మేరకు సమావేశ సమయంలో తీసిన పలు ఫోటోలను సీఎం తన సోషల్ మీడియా ద్వారా షేర్ చేస్తూ, హృదయాన్ని హత్తుకునే సందేశాన్ని పోస్ట్ చేశారు. ఇటీవల రాష్ట్ర గీతాన్ని అధికారిక గీతంగా ప్రకటించేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం నేపథ్యంలో సంగీత రూపకల్పన, తుది మౌలిక నిర్మాణం కోసం ఏర్పాటు చేసిన బృందంతో జరిగిన చర్చల్లో అందెశ్రీ పాల్గొన్న విషయం తెలిసిందే. ఆ సమావేశాల్లో అందెశ్రీ ఉత్సాహంగా, చిరునవ్వులతో, భావోద్వేగంతో పాల్గొన్న దృశ్యాలు ఈ పోస్ట్‌లో స్పష్టంగా కనిపిస్తున్నాయి. అదే గీతానికి స్వరాన్నివ్వడానికి సాగిన చర్చలు ముగిసి ఎంతో కొద్ది గంటల్లోనే అందెశ్రీ అకాల మరణం సంభవించడం విధి విరుద్ధమని రేవంత్ పేర్కొన్నారు. “తెలంగాణ స్ఫూర్తిని ప్రతిబింబించే గీతానికి ఆయన అందించిన పదాలు, భావం, ఆత్మాభిమాన జ్యోతి–ఎప్పటికీ చావదు” అని సీఎం తెలిపారు. అందెశ్రీతో గడిపిన ఆ అరుదైన క్షణాలు ఇప్పుడు అమూల్యమైన జ్ఞాపకాలుగా మారిపోయాయని వేదన వ్యక్తం చేశారు. అందెశ్రీ మరణం రాష్ట్ర సాహిత్య, సాంస్కృతిక రంగానికి తీరని లోటని పేర్కొన్న సీఎం, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. తెలంగాణ ప్రజల హృదయాల్లో అందెశ్రీ అమరుడిగా నిలిచిపోతారని భావోద్వేగపూర్వకంగా అన్నారు.

## ఢిల్లీని కుదిపిన కార్ బ్లాస్ట్

- ఎర్రకోట దద్దరిల్లిన విస్ఫోటనం...
- ఎర్రకోట వద్ద కార్ పేలుడు...
- పేలుడుతో పది మంది మృతి...
- రెస్క్యూ ఆపరేషన్‌కు సవాళ్లు ...
- ఎన్నికల ముందు విధ్వంసం...
- వ్యూహాత్మక కుట్ర అనుమానాలు....



న్యూఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీ సోమవారం సాయంత్రం బీభత్సానికి వేదికైంది. ఎర్రకోట మెట్రో స్టేషన్ సమీపంలో పార్క్ చేసిన కారులో సంభవించిన శక్తివంతమైన పేలుడుతో పది మంది ప్రాణాలు కోల్పోయారు. మరోవైపు, పలువురు తీవ్రంగా గాయపడి ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనతో రాజధాని మొత్తం ఉలిక్కిపడగా, కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా భద్రతా చర్యలను కట్టుదిట్టం చేసింది. ముఖ్యంగా ఢిల్లీ, ముంబై, ఉత్తరప్రదేశ్‌లలో హై అలర్ట్ ప్రకటించడంతో ప్రధాన నగరాలు రక్షణ వలయాల్లోకి వెళ్లాయి.

మిగితా 6లో...

## అందెశ్రీ పార్థివదేహానికి కేటీఆర్ నివాళి



- కేటీఆర్ తో పాటు బీఆర్ఎస్ నేతల శ్రద్ధాంజలి...
- కుటుంబ సభ్యులకు సానుభూతి...

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర గీత రచయిత, ప్రముఖ కవి అందెశ్రీ పార్థివ దేహానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నివాళులర్పించారు. ఆయనతో పాటు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు, పలువురు నేతలు హాజరై శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, అందెశ్రీ గారి సేవలు, రచనలు, పాటలు తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ భావజాలాన్ని, ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లో నింపిన గొప్ప కవి నష్టపోవడం సమాజానికి, సాహిత్యానికి తీరని లోటని పేర్కొన్నారు. అందెశ్రీ గారి రచనలు ప్రజలకు ఎల్లప్పుడూ ప్రేరణగా నిలుస్తాయని, ఆయన మాటల్లో తెలంగాణ ఆత్మ ఉందని కేటీఆర్ భావోద్వేగంగా అన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన తహసీల్దార్ మాలతీ...

**చిన్న శంకరంపేట నవంబర్ 10( మన వార్త ప్రతినిధి )**రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలోనే విక్రహించాలని తహసిల్దార్ మాలతి అన్నారు. చిన్న శంకరంపేట మండలంలోని చిన్న శంకరంపేట,రుద్రారం, గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసిల్దార్



మాలతి పరిశీలించారు అనంతరం ధాన్యం తేమశాతాన్ని పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు సలహాలు తెలియజేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యాన్ని సేకరించడం జరుగుతుందని తెలిపారు రైతులు తాము పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించుకోవాలని ప్రభుత్వం నిర్ణయించిన ధరకు ధాన్యం సేకరించి త్వరలోనే వారి డబ్బులు ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మాలతీతోపాటు రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజు, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు పాల్గొన్నారు.

## రైస్ మిల్లర్ల దోపిడీని అరికట్టాలి...

**–సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి...**

**జమ్మికుంట నవంబర్ 10( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట మండల పరిధిలోని రైస్ మిల్లర్లు అన్నదాతలను నిలువునా దోపిడీ చేస్తున్నారని వారి దోపిడీని వెంటనే అరికట్టాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి డిమాండ్ చేశారు.సోమవారం సిపిఎం పార్టీ మండల కమిటీ



ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి కొనుగోళ్ల తీరును పరిశీలించారు. ఒక్కో సంచికి అదనంగా రెండు నుండి మూడు కిలోలు కాటా వేస్తూ, క్వింటాల్కు ఐదు నుండి 8 కిలోలను అదనంగా రైస్ మిల్లర్లు సొమ్ము చేసుకుంటున్నారని, ఇదేమని రైతులు ప్రశ్నిస్తే మీ దిక్కున చోట చెప్పుకొండని, మీ ధాన్యం మాకొద్దని ఎగతాళి చేస్తున్నారని రైతులు వాపోతున్నారన్నారు. సెంటర్ నిర్వాహకులను సైతం ఇబ్బందులు పెడుతున్న రైస్ మిల్లర్లపై జిల్లా విజిలెన్స్ శాఖ వెంటనే తనిఖీలు నిర్వహించి అవినీతికి పాల్పడుతున్న రైస్ మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సెంటర్ కు సంబంధం లేకుండా నేరుగా తక్కువ ధరకు రైతుల నుండి కొనుగోలు చేస్తున్న రైస్ మిల్లర్లపై జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గన్నీ సంచులు తిరిగి ఇవ్వకుండా కోట్లలో సొమ్ము చేసుకుంటున్న రైస్ మిల్లర్లపై జిల్లా కలెక్టర్ స్పందించి రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. ఐకెపి కొనుగోలు సెంటర్లలో కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.తార్పాలిన్లు, మంచినీరు,దారం, గన్ని సంచులు, రవాణా సౌకర్యాలు కల్పించాలన్నారు. తేమశాతంతో నిమిత్తం లేకుండా వరిధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలన్నారు. గత రబీ సీజన్ సన్నధాన్యం బోనస్ నిధులు వెంటనే విడుదల చేయాలన్నారు. ఆరు నెలలు గడిచిన బోనస్ గురించి ఊసే లేదన్నారు.ఈ సీజన్ లో సన్న వడ్లు అమ్ముకుంటున్న రైతులకు బోనస్ రూపాయలు క్వింటాల్ కు రూ 500 నేరుగా రైతుల అకౌంట్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే భారీ వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఇలాంటి సమయంలో రైతులకు అందించాల్సిన ఏ సహకారాన్నీ ఆపకూడదనీ ఆలస్యం చేయకూడదన్నారు. అన్నదాతలను నిలువునా దోపిడీ చేస్తున్న రైస్ మిల్లర్లపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. రైస్ మిల్లర్ల దోపిడీపై జిల్లా కలెక్టర్, మరియు అదనపు కలెక్టర్లకు ఫిర్యాదులు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి శీలం అశోక్, మండల కమిటీ సభ్యులు వడ్లూరి కిషోర్, జక్కుల రమేష్ యాదవ్, దండిగారి సతీష్, సంపత్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలి

**–రాగట్లపల్లిలో ఐకేపీ కొనుగోలు కేంద్రం, ప్రాథమిక పాఠశాల, సింగారంలో ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన...**

**రాజన్న సిరిసిల్ల, మన వార్త నవంబర్ 10** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట కొనుగోలు









కేంద్రాల్లో రైతులకు అన్ని వసతులు కల్పించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని రాగట్లపల్లిలో ఐకేపీ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఇంచార్జి కలెక్టర్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇంత వరకు ఎంత ధాన్యం వచ్చింది? ఎంత కొనుగోలు చేశారో ఆరా తీశారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లో తప్పనిసరిగా టెంట్, నీటి, విద్యుత్ సరఫరా వసతి కల్పించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో ఎక్కడా చెత్తాచెదారం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. సరైన తేమ వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా?ఎల్లారెడ్డిపేట మండలం రాగట్లపల్లిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించి బోర్డుపై పేర్లు రాయించారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించాలని, విద్యార్థులతో నిత్యం చదివించడం, రాయించాలని సూచించారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన ఎల్లారెడ్డిపేట మండలంలోని సింగారంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ఇంచార్జి కలెక్టర్ పరిశీలించారు. ఇంటి నిర్మాణం, ప్రభుత్వ ఆర్థిక సహాయంపై ఆరా తీశారు. ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయిన లబ్ధిదారులు త్వరితగతిన పనులు పూర్తి చేసుకోవాలని, ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఇండ్ల నిర్మాణంపై అధికారులు అవగాహనా కల్పించి, పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. సందర్శనలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, నాయబ్ తహశీల్దార్ మురళి, ఎంపీఓ రాజు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర గీతం సృష్టికర్త, ప్రజాకవి అందేశ్రీ కన్నుమూత లాలాపేట్‌లో విషాదం



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నవంబర్ 10 మన వార్త:**తెలంగాణ రాష్ట్ర స్వాభిమానానికి ప్రతీకగా మారిన "జయ జయ హె తెలంగాణ" గీతాన్ని రాసిన ప్రజాకవి, సాహితీవేత్త అందేశ్రీ (64) అకాల మరణం కలకలం రేపింది. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, సోమవారం ఉదయం లాలపేట్‌లోని తన నివాసంలో ఒక్కసారిగా కుప్పకూలగా, కుటుంబ సభ్యులు వెంటనే గాంధీ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూనే ప్రాణాలు విడిచారు. అందే అంటే నూత్యం అందే అంటే మువ్వ ఆ "మువ్వ" మూగబోయిన తెలంగాణ గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయే ఈ పదాల వెనుక ఉన్న అంతరంగ స్వరం నిశ్శబ్దమైపోవడం సాహిత్య రంగానికి, తెలంగాణ సంస్కృతికి పెద్ద లోటుగా పలువురుపేర్కొన్నారు.సాహిత్యయోధుని మరిచే ప్రసక్తే లేదు తెలంగాణ పోరాట స్ఫూర్తికి ప్రేరణగా నిలిచిన అందేశ్రీ ఎన్నో పాటలు, పద్యాలు, ప్రసంగాలతో ప్రజుచైతన్యాన్ని రగిలించారు. ఆయన రచనలు పేదల బతుకు బాటను, నిస్సహాయుల నిశ్శబ్దాన్ని, తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఎత్తి చూపినవే.సంతాపం వెల్లువ అందేశ్రీ మరణ వార్తతో వివిధ సంఘాలు, ప్రజాసంస్థలు తీవ్ర విషాదాన్ని వ్యక్తం చేశాయి.గద్దర్ అభిమానుల సంఘం, జజ్జనక కళా మండలి, ఎస్సి ఎస్టీ బిసి ముస్లిం ఫ్రంట్, తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ నేషనల్ ఎస్సి ఎస్టీ ఫెడరేషన్ నేతలు అందేశ్రీ కుటుంబ సభ్యులకు,బంధుమిత్రులకు, బస్తి ప్రజలకు ప్రగాఢ సంతాపం తెలిపారు. "పేదోళ్ల పాట అందేశ్రీ అమరుడివయ్యా!" అని నాయకులు పేర్కొన్నారు."దళితుల ముద్దుల బిడ్డకు జోహార్లు" అంటూ నివాళులు అర్పించారు. సంతాపం తెలిపిన ముఖ్య నాయకులు సి.యల్. యాదగిరి, కే.డి. రమేష్ గద్దర్ అభిమానుల సంఘం బంటు వెంకటేష్, బి. చందర్ జజ్జనక కళా మండలి అవిలయ్య, జి. రాజయ్య తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘంసానహుల్ల ఖాన్, సి.యల్. కృష్ణా ఎస్సి ఎస్టీ బిసి ముస్లిం ఫ్రంట్ రాజలింగం, మునికుమార్ ,డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ నేషనల్ ఎస్సి ఎస్టీ ఫెడరేషన్.

## జయ జయహే తెలంగాణ గేయ రచయిత అందెశ్రీ మృతి తెలంగాణకు తీరని లోటు : రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 10 (మన వార్తా ప్రతినిధి)**జయ జయహే తెలంగాణ గేయ రచయిత,అభ్యుదయ వాది, తెలంగాణ ఉద్యమకారుడు అందెశ్రీ ఆకస్మిక మృతితో తెలంగాణ రాష్ట్రం ప్రజా కళాకారున్ని కోల్పోయిందని ఆయన మరణం రాష్ట్రానికి తీరని లోటు అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ప్రముఖ కవి,గాయకుడు అయిన అందెశ్రీ.తన గేయాలతో తెలంగాణ ఉద్యమంలో చైతన్య పరచిన వ్యక్తి అని అన్నారు.ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో జయ జయహే తెలంగాణ గేయం తో కోట్లాది తెలంగాణ ప్రజలకు ఉద్యమ స్ఫూర్తిని తెలియజేసిన మహోన్నత వ్యక్తి అందెశ్రీ అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయన ఉద్యమ స్ఫూర్తి కి ప్రోత్సాహకంగా నంది అవార్డునుఅందించిందన్నారు.ఆయన మృతి పట్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతాపం కొత్వాల తెలిపారు.

## ప్రజావాణి అర్జీలు పెండింగ్ లో పెట్టవద్దు





**–ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్...**

**–ప్రజావాణికి 86 దరఖాస్తులు...**

**రాజన్న సిరిసిల్ల, మన వార్త నవంబర్ – 10** ప్రతి సోమవారం ప్రజావాణికి వచ్చే అర్జీలను పెండింగ్ లో పెట్టవద్దని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ హాజరై ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. మొత్తం 86 అర్జీలు రాగా, వాటిని పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు అందజేసి, గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. అన్ని దరఖాస్తులు ఆన్లైన్లో పూర్తిగా పరిష్కరించాలని పెండింగ్ పెట్టవద్దని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు బాధ్యులు తప్పనిసరిగా ప్రజావాణికి హాజరుకావాలని స్పష్టం చేశారు. మండలాల ప్రత్యేక అధికారులు ఇందిరమ్మ ఇండ్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇతర అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు అమలు పరిశీలించాలని సూచించారు. రెవెన్యూ కు 30 , డీఆర్డీఓ కు 14 , హౌసింగ్ కు 13, డీపీఓ కు 8 , ఎస్డీసీ, డీఎంహెచ్ఓ, ఉపాధి కల్పన అధికారికి మూడు చొప్పున, సెస్, డీఏఓకు రెండు చొప్పున, డీసీఎస్ఓ, డీఈఓ, ఏడీ సర్వే, ఎక్సైజ్, జిల్లా రిజిస్ట్రార్, డీవీహెచ్ఓ, గిరిజన సంక్షేమ అధికారి, లీడ్ బ్యాంక్ మేనేజర్ కు ఒకటి చొప్పున దరఖాస్తులు వచ్చాయి.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు రాధాభాయ్, డీఆర్డీఓ శేషాద్రి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.

## చిన్ననీటి పారుదల సర్వే పకడ్బందీగా చేయాలి

**–చిన్ననీటి పారుదల వవరులపై సమీక్ష సమావేశం...**

**రాజన్న సిరిసిల్ల, మన వార్త నవంబర్ – 10** చిన్న నీటి పారుదల వనరుల సర్వే పకడ్బందీగా చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. చిన్న నీటి పారుదల వనరుల సర్వే పై డీఆర్డీఓ, వ్యవసాయ, ఈఈ పీఆర్, నీటి పారుదల శాఖ, సెస్, సీపీఓ తదితర శాఖల డిస్ట్రిక్ట్ లెవెల్ స్టీరింగ్ కమిటీ అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని చిన్న నీటి పారుదల వనరుల సర్వే ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని ఆదేశించారు. రెండు వేల హెక్టార్ల లోపు విస్తీర్ణం ఉన్న జల వనరుల సర్వే మొబైల్ అప్లికేషన్ ద్వారా చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని వెల్లడించారు. ఛార్జ్ ఆఫీసర్ గా తహసిల్దార్, ఎంపీఎస్ఓ, నీటిపారుదల శాఖ ఏఈలు సూపర్వైజర్



గా ఉంటారని, జీపీఓలు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఏఈఓలు ఎన్యూమరేటర్లుగా కొనసాగుతారని తెలిపారు. జిల్లాలోని అన్ని చెరువులు, కుంటలు ఇతర జల వనరుల వివరాలు సేకరించడంపై అందరూ ఎన్యూమరేటర్లకు ఆయా తహసీల్ కార్యాలయాల్లో తహసిల్దార్, ఎంపీఎస్ఓ, నీటిపారుదల శాఖ ఏఈలు, ఎంపీడీఓలు ఈ సర్వేపై శనివారంలోగా శిక్షణ పూర్తి చేయాలని ఆదేశించారు. నీటి పారుదల శాఖ, విద్యుత్ శాఖ ఇతర శాఖల అధికారులు తమ శాఖకు సంబంధించిన వివరాలను సర్వే చేస్తున్న అధికారులకు అందజేయాలని సూచించారు. ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, వేములవాడ ఆర్డీవో రాధాభాయ్, సీపీఓ శ్రీనివాసాచారి, డీఆర్డీఓ శేషాద్రి, డీఏఓ అఫ్జల్ బేగం, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి కిషోర్ కుమార్, ఈఈ పీఆర్ సుదర్శన్ రెడ్డి, ఆయా శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## అంబులెన్స్‌లో ప్రసవం తల్లి,బిడ్డ క్షేమంలి



**చేగుంట నవంబర్ 10 ( మన వార్త ప్రతినిధి )**చేగుంట మండలం రుక్మాపూర్ గ్రామానికి చెందిన గర్భిణీ స్త్రీ స్రవంతికి సోమవారం పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. శంకరంపేట ఆర్ అంబులెన్స్ సిబ్బంది ఆమెను గజ్వేల్ హాస్పిటల్ తరలిస్తుండగా రుక్మాపూర్ శివారులో నొప్పులు అధికమయ్యాయి. ఈ నేపథ్యంలో అంబులెన్స్ టెక్నీషియన్ మంజుల అంబులెన్స్‌లోనే ప్రసవం జరిపారు. స్రవంతి పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. తల్లి, శిశువు ఇద్దరూ క్షేమంగా ఉన్నారు.

## గూడెం గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ పనులు పూర్తి చేయండి

**-ప్రజావాణిలో ఫిర్యాదు...**

**రాజన్న సిరిసిల్ల, మన వార్త నవంబర్ 10** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గూడెం గ్రామంలో గత ప్రభుత్వంలో 48 డబుల్ బెడ్ రూమ్ నిర్మించడం జరిగినది అని ఆ గ్రామానికి చెందిన బిజెపి నాయకులు శ్రీనివాసరావు, బిఆర్ఎస్ మహిళా నాయకురాలు కుర్ర సావిత్రి సోమవారం నాడు జిల్లా సమీకృత కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేయడం జరిగింది, ఈ సందర్భంగా వారు తెలుపుతూ సిరిసిల్ల కలెక్టర్ సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి, గూడెం గ్రామానికి వచ్చి ప్రారంభం చేయడం జరిగినది తెలిపారు, ఆ డబుల్ బెడ్ రూమ్ పనులు పూర్తికాలేదు కాలేదని తెలిపారు, జిల్లా కలెక్టర్ ను కలిసి డబుల్ బెడ్ రూమ్ లోకి సంబంధించిన పెండింగ్ పనులను గురించి చర్చించడం జరిగినది అని తెలిపారు వారు స్పందిస్తూ వెంటనే సంబంధించిన ఆర్ అండ్ బి అధికారులను పిలిపించుకొని అవి సందర్శించి పనులు పూర్తి చేయమని ఆదేశాలు ఇవ్వడం జరిగింది అని తెలిపారు.



## ఉచిత వైద్య శిబిరానికి చక్కని స్పందన...

**రామాయంపేట నవంబర్ 10( మన వార్త ప్రతినిధి)**రామాయంపేట మండలం కాట్రియాలా గ్రామంలో ప్రముఖ సంఘ సేవకులు లీల గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయననే వైద్య పరీక్షలు నిర్వహించి తన సొంత డబ్బులు వెచ్చించి మందులను ఉచితంగా అందజేశారు గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలు ఎక్కువగా ఉంటారని ఆరోగ్యమే మహాభాగ్యం కాబట్టి అందరు కూడా ఆరోగ్యంగా ఉండాలని ఉద్దేశంతో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు, గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించేందుకు వచ్చిన ప్రముఖ సంఘ సేవకులు లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ కు గ్రామస్తులు డబ్బు చప్పుల మధ్య ఘనంగా స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఆయనను గ్రామస్తులు శాలువాలతో సన్మానించారు అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని రెండు రోజులపాటు తన సొంత డబ్బులు వెచ్చించి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను కూడా ఉచితంగా పంపిణీ చేయడం అభినందనీయమని వారన్నారు. ప్రతి గ్రామంలో రెండు రోజులపాటు వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఉచితంగా మందులు అందించడం జరుగుతుందని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.




## గుర్తింపు లేని విత్తనాలతో నష్టపోయిన రైతుల పొలాలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి

**చేగుంట నవంబర్ 10( మన వార్త ప్రతినిధి)**చేగుంట మండలం రుక్మాపూర్ గ్రామంలో ఎలాంటి గుర్తింపు లేని విత్తనాలతో నష్టపోయిన రైతుల పంట పొలాలను మెదక్ జిల్లా వ్యవసాయ అధికారి దేవ్ కుమార్ సోమవారం రోజు పరిశీలించారు, గ్రామంలో సుమారు 40 మంది రైతులు సుమారు 100 ఎకరాల్లో గుర్తింపు లేని విత్తనాలు వేసి తీవ్ర నష్టం కలిగిందని వచ్చిన సమాచారం తెలుసుకున్న జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్ గ్రామంలో పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు, దెబ్బతిన్న పంటలను పరిశీలించిన ఆయన రైతులతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. నష్టపోయిన రైతులకు న్యాయం జరిగే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు, ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ తో పాటు ఉన్నత స్థాయి అధికారుల అధ్యక్షులు తీసుకువెళ్తారని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్ తో పాటు వ్యవసాయ అధికారులు హరిప్రసాద్ యాదగిరి రైతులు పాల్గొన్నారు.



## ఎల్కతుర్తి ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా సాతురి చంద్రమౌళి

**ఎల్కతుర్తి నవంబర్ 10 మనవార్త ప్రతినిధి** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని కాకతీయ వనవిహార్‌లో సోమవారం నాడు ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షులు, కార్యవర్గ సభ్యుల ఎన్నికలు జరిగాయి. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులుగా కందుకూరి రాజన్న ,,అధ్యక్షులుగా సాతూరి చంద్రమౌళి ఉపాధ్యక్షులుగా చిర్ర ఉదయ్ చందర్ శ్రీ రామోజు సతీష్ చారి ప్రధాన కార్యదర్శిగా సదా నిరంజన్ సిద్ధాంతి కొలిపాక శ్రీనివాస్ కార్యదర్శిగా జూపాక శ్రీనివాస్ కోశాధికారిగా కందుకూరి మహేశ్వర చారిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా కర్రె తిరుపతి బెజ్జంకి నరేష్ఎర్రోళ్ల రాజబాబు నల్లాల రాజిరెడ్డి నార్ల గిరి మహేందర్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు కందుకూరి రాజన్న,,అధ్యక్షులు సాతూరి చంద్రమౌళి మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తాము. మీడియా సిబ్బందికి అవసరమైన సౌకర్యాలు రక్షణ కల్పించేందుకు ప్రెస్ క్లబ్ వంతు కృషి చేస్తుంది అని తెలిపారు.కార్యక్రమంలో స్థానిక జర్నలిస్టులు పాల్గొన్నారు.



## రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవాలి



**-మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు...**

**మధిర,నవంబర్ 10(మన వార్త)**: రైతుల పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలని మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు అన్నారు.సోమవారం మధిర మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోలు కోసం ప్యాడి క్లీనర్,పట్టాలు,కాంటాలు, మ్యాయచర్ మిషన్లను సహకార సీఈఓ లకు,ఐకెపి నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,మధిర మార్కెట్ కమిటీ పరిధిలోని మూడు మండలాల్లో 40 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కేంద్రాలకు రైతులు తాము పండించిన ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలన్నారు.కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకు వచ్చేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం దాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు.దీనికి అనుగుణంగా రైతులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ ప్రథమశ్రేణి కార్యదర్శి చంద్రశేఖర్, సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఫుడ్ పాయిజన్...

**-17 మంది విద్యార్థులు అస్వస్థత...**

**జమ్మికుంట, నవంబర్ 10( మన వార్త ప్రతినిధి):** మధ్యాన్న బోజనం తిన్న విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు.జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో విద్యార్థులు మధ్యాహ్నం భోజనం తిని 17 మంది విద్యార్థులు వాంతులు,కడుపునొప్పితో బాధపడుతూ తీవ్ర అస్వస్థతకు గురయ్యారు.గమనించిన పాఠశాల సిబ్బంది,విషయం తెలియన విద్యార్థుల తల్లిదండ్రులు హుటాహుటిన స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.ఉడకబెట్టిన కోడి గుడ్డులోని నిలం తో ఫుడ్ పాయిజన్ అయినట్లు ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.మెరుగైన చికిత్స అందిస్తున్నట్లు, ప్రస్తుతం విద్యార్థులు కోలుకుంటున్నట్లు తెలిపారు. 24 గంటలు డాక్టర్ పర్యవేక్షణలో ఉంచుకొని పంపినచనున్నట్లు చెప్పారు.మధ్యాహ్న భోజనంలో తరచూ రాళ్ళు,పురుగులు వస్తున్నాయని దీనితో పిల్లలు అనారోగ్య బారిన పడే అవకాశాలు ఉన్నాయని పలుమార్లు పాఠశాల సిబ్బంది కి తెలిపినా పట్టించుకోలేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నమ్మకమే ఇంటినుండి భోజనం పంపిస్తున్నమని చెప్పారు. ఇంటినుండి పంపించిన భోజనం తినకుండా పాఠశాలలో వండిన బిజనం తిని పిల్లలు అస్వస్థతకు గురయ్యారని విద్యార్థుల తల్లిదండ్రులు చెపుతున్నారు.ఇలాగైతే మధ్యహాన్న భోజనం పాఠశాలలో పెట్టడం నిలిపివేయాలని అన్నారు.ఉన్నతాధికారులు స్పందించి నాణ్యమైన భోజనం అందించేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు. ఏదో ఒక చోట ఫుడ్ పాయిజన్ తో విద్యార్థులు అస్వస్థత కు గురవుతున్నారని,అలాగే గురుకులాల్లో విద్యార్థులు ఆత్మహత్యల కు పాల్పడుతున్నా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని పలువురు వాపోతున్నారు. విద్యా శాఖకు ప్రత్యేక మంత్రిని ఏర్పాటు చేసి నాణ్యమైన విద్య,భోజనం విద్యార్థులకు అందించేలా చూడాలని కోరుతున్నారు.



## టెన్త్ విద్యార్థుల పరీక్ష ఫీజు భారం భరించిన కేంద్ర మంత్రి బండి సంజయ్

**-మోదీ గిఫ్ట్ పేరుతో విద్యార్థులకు సాయం పరీక్షా ఫీజు చెక్కును కలెక్టర్‌కు అందజేత...**

**ఎల్కతుర్తి నవంబర్ 10 మనవార్త ప్రతినిధి** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థుల పరీక్షా ఫీజు లక్ష యాభై వేల రూపాయలు మొత్తాన్ని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తన వేతనంతో చెల్లించారు మోదీ గిఫ్ట్ పేరుతో ఈ కార్యక్రమాన్ని చేపట్టిన బండి సంజయ్ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఈ ఏడాది పరీక్ష ఫీజును భరించేందుకు ముందుకొచ్చారు. ఈ మేరకు హనుమకొండ జిల్లా కలెక్టర్‌కు పరీక్షా ఫీజుకు సంబంధించిన చెక్కును బిజెపి జిల్లా అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డి, గంగాడి కృష్ణారెడ్డి, ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ కలిసి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న చాలా మంది విద్యార్థులు ఆర్థికంగా బలహీన వర్గాలకు చెందినవారు వారి తల్లిదండ్రులు పరీక్ష ఫీజు విషయంలో ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో బండి సంజయ్ తన వ్యక్తిగత వేతనంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. విద్యకు చేయూతనిచ్చిన ఆయనకు పార్టీ తరఫున మనఃపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం అని పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఆర్థిక భారం తగ్గిస్తూ చేసిన ఈ చర్య విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఆనందాన్ని కలిగించింది.



## మధిర సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమ

**-అన్నం పరబ్రహ్మ స్వరూపం అని, అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న...**

**-మధిర సేవా సమితి సెక్రటరీ, సీనియర్ పాత్రికేయులు ముప్వ రామకృష్ణ...**











**మధిర, నవంబర్10( మన వార్త):** ఆదరణ సేవా ఫౌండేషన్ లో మధిర సేవా సమితి ఆధ్వర్యంలో మిట్టదొడ్ల నరసింహులు వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు మిట్టదొడ్ల యాదగిరి,మిట్టదొడ్ల శివకృష్ణ, ఆర్థిక సహకారంతో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు జరిగినది. ఈ సందర్భంగా మదిర సేవాసమితి ప్రధాన కార్యదర్శి, సీనియర్ పాత్రికేయులు ముప్వా రామకృష్ణ మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం మిన్నా అనే సూక్తిని అనుసరించి ప్రతి ఒక్కరు అనాధల పట్ల సేవా భావం కలిగి ఉండాలని అన్నం ప్రభా పరబ్రహ్మ స్వరూపం అని తెలిపారు తెలిపారు. అనాధలకు సేవలందించడంలో మధిర సేవా సమితి ఎప్పుడూముందుంటుందని తెలిపారు. అలాగే ప్రతి ఒక్కరు తమ కుటుంబాల్లో జరిగే కొన్ని ముఖ్యమైన కార్యక్రమాలకు పేదలకు అన్నదానం నిర్వహించే సంస్థలకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వల్ల పోతు ప్రసాదరావు,కుంచం కృష్ణారావు, సామి నేని రామనాథం, వందనపుశ్రీనివాసరావు,దాచేపల్లిముత్యాలు,దొడ్డ శ్రీనివాసరావు,బత్తుల శ్రీనివాసరావు,గాలి ప్రసాద్,జల్లా రాధాకృష్ణమూర్తి, వట్టే సైదులు తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి కబడ్డీలో ఇల్లంతకుంట ఘన విజయం...



**–క్రీడాకారులకు స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు 5016లు ప్రోత్సాహం..**

**ఇల్లంతకుంట,నవంబర్ 10 ( మన వార్త ప్రతినిధి ):**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం రేపాక గ్రామంలో బ్లాక్ లెవల్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన మండల స్థాయి కబడ్డీ పోటీల్లో ఇల్లంతకుంట కబడ్డీ టీం అద్భుత ప్రదర్శనతో రేపాక టీం పై ఘన విజయం సాధించింది. విజయం అనంతరం ఇల్లంతకుంట స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ఎం.రాజు క్రీడాకారులకు 5016 రూపాయల ప్రోత్సాహక బహుమతిని అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇల్లంతకుంట మండల ఎస్సై యువతకు ప్రేరణాత్మక సూచనలు చేశారు. ఆటలలో గెలుపు ఓటమి సహజమని,క్రీడాస్ఫూర్తి ముఖ్యమని గుర్తుచేశారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి మంచి భవిష్యత్తు నిర్మించుకోవాలని సూచించారు.

## ఎల్లమ్మ గుడికి కుర్చీలు,హైమాస్ లైట్లు విరాళం



**ఇల్లంతకుంట,నవంబర్ 10 (మన వార్త ప్రతినిధి ):**ఇల్లంతకుంట మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ గుడికి,ఆ గ్రామానికి చెందిన స్థానికులు తమ సహకారంగా విరాళాలు అందజేశారు. తూముకుంట మోహన్‌రెడ్డి,కట్ట నరసింహారెడ్డి,మారుపాక అనిల్ కలిసి 30 కుర్చీలను గుడికి విరాళంగా అందజేశారు. అదేవిధంగా మామిడి రాజు,కాసుపాక శంకర్,పరస ఐలయ్య మూడు మీల్స్ టేబుళ్లను విరాళంగా ఇచ్చారు. అంతేకాక మామిడి రాజు గుడి వద్ద ఏర్పాటు చేయడానికి రెండు హైమాస్ లైట్లు కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇల్లంతకుంట గౌడ సంఘ సభ్యులు దాతలకు కృతజ్ఞతలు తెలియజేసి,వారి సహకారం గుడి నిర్వహణకు ఎంతో మద్దతుగా ఉందని తెలిపారు.

## రైతు వేదికలో దివ్యాంగుల ఉపకరణాల ఎంపిక శిబిరం...




**–దివ్యాంగుల నుంచి దరఖాస్తు స్వీకరణ...**

**రాజన్న సిరిసిల్ల, మన వార్త నవంబర్ 10** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ పట్టణంలోని రైతు వేదికలో మాత శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం నాడు రైతు వేదికలో దివ్యాంగులకు సహాయక ఉపకరణాల పంపిణీ ఎంపిక శిబిరాన్ని ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మార్వో రామచంద్రం, ఎంపీడీవో లక్షలు, ఏఎంసి డైరెక్టర్ తలారి రాణీ నరసింహులు,హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగుల సౌకర్యార్థం అలీవ్ కంపని సహకారంతో పరికరాలను, అదే విధంగా చేతికర్రలు, సంక కర్రలు, చెవి మిషన్లు, ట్రైసైకిళ్లను, ఎలక్ట్రిక్ ట్రైసైకిళ్లను అందజేసేందుకు లబ్దిదారుల ఎంపిక కోసం దరకాస్తులను తీసుకుంటున్నా మన్నారు, ఈ సందర్భంగా అధిక సంఖ్యలో దివ్యాంగులు పాల్గొని వివిధ పరికరాల కోసం దరకాస్తు చేసుకున్నట్లు తెలిపారు, వాటిని పరిశీలించి త్వరలోనే సహాయక ఉపకరణాలను అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు సిబ్బంది, దివ్యాంగులు,తదితరులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లి సాయి హృద్య హాస్పిటల్‌లో ప్రత్యేక పూజలు



**కోరుట్ల, నవంబర్ 10 ( మన వార్త ప్రతినిధి ) :** పట్టణంలోని ప్రముఖ సాయి హృద్య హాస్పిటల్‌లో సోమవారం రోజున ప్రత్యేక పూజా కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. హాస్పిటల్ శ్రేయస్సు, రోగుల ఆరోగ్య కాంక్షతో ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని నిర్వహించినట్టు నిర్వాహకులు తెలిపారు. ఈ పూజా కార్యక్రమాల్లో హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ముఖ్యంగా, డాక్టర్ నిర్మల్ రెడ్డి, డాక్టర్ పద్మ దంపతులు హాస్పిటల్ సిబ్బందితో కలసి ప్రత్యేక పూజలు నిర్వహించి, గణపతి దేవుడి ఆశీస్సులు అందుకున్నారు. ఉదయం వేళ ప్రారంభమైన ఈ పూజా కార్యక్రమాలు ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తి శ్రద్ధలతో కొనసాగాయి. పూజల అనంతరం, హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది, రోగులు మరియు వారికి సహాయకులు కలసి ప్రసాదం స్వీకరించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ వైద్యులు మాట్లాడుతూ, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. హాస్పిటల్ సిబ్బంది మరియు పరిసర ప్రాంతాల స్థానికులు పెద్ద సంఖ్యలో ఈ పూజా కార్యక్రమాల్లో పాల్గొని, స్వామి వారి ఆశీస్సులు పొందారు. మొత్తం మీద ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం విజయవంతంగా, ఉల్లాసంగా ముగిసింది.

## డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన ఎంపిడివో ప్రీతి రెడ్డి




**నార్సింగి నవంబరు 10 ( మన వార్త ప్రతినిధి)** నార్సింగి మండలం సంకాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ జిల్లా ఉపాధ్యక్షులు కేశవులు ఆధ్వర్యంలో సోమవారం పలు వార్డులలో ఎంపిడివో ప్రీతిరెడ్డి డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. సెంట్రల్ రూరల్ డెవలప్మెంట్, ఎస్టిఎఫ్ నిధులు రూ.13 లక్షల 50వేల రూపాయలతో గ్రామంలో 9,10 వార్డులతో పాటు ఎస్సీ కాలనీలో మూడు వందల మీటర్ల డ్రైనేజీల పనులకు నిధులు మంజూరయ్యాయని తెలిపారు. పనులల్లో నాణ్యత లోపం లేకుండా చూడాలన్నారు. ఈ సందర్బంగా కేశవులు మాట్లాడుతు గ్రామానికి డ్రైనేజీ నిర్మాణానికి నిధులు మంజూరు చేసి, గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు కు గ్రామస్థుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ స్వన్న, పంచాయతీ కార్యదర్శి మౌనిక, కాంగ్రెస్ పార్టీ జిల్లా బీసి సెల్ ఉపాధ్యక్షులు కేశవులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## మచ్చ బొల్లారం డివిజన్‌లో డ్రైనేజ్ అవుట్‌లెట్ సమస్య పరిష్కారానికి జాయింట్ ఇన్స్పెక్షన్



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నవంబర్ 10 మన వార్త:** మల్కాజ్గిరి నియోజకవర్గ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మచ్చ బొల్లారం డివిజన్‌లోని పంచశీల కాలనీ పక్కన ప్రగతిశీల్ కాలనీలో ఎన్నేళ్లుగా వేధిస్తున్న డ్రైనేజ్ అవుట్‌లెట్ సమస్యపై జాయింట్ ఇన్స్పెక్షన్ నిర్వహించారు. ఎమ్మెల్యే జలమండలి,జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి గ్రౌండ్‌లో ప్రత్యక్షంగా పరిస్థితులు పరిశీలించి, లయోలా కాలేజ్ ప్రైవేటు భూమి గుండా సాగుతున్న అవుట్‌లెట్ మార్గాలను సమీక్షించారు. సమస్య మూలాన్ని గుర్తించి, శాశ్వత వ్యూహంతో పనులు చేపట్టాలని స్పష్టం చేస్తూ సంబంధిత అధికారులకు తక్షణ చర్యల ఆదేశాలు ఇచ్చారు. స్థానిక కాలనీవాసులతో జరిగిన సమావేశంలో సమస్య తీవ్రత, ఇళ్లకు కలిగే ఇబ్బందులు, వర్షాకాలంలో వచ్చే ఆటంకాలు వంటి అంశాలు వివరంగా చర్చకు వచ్చాయి. నివాసితులు దీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న ఉపశమనాన్ని ఈ జాయింట్ ఇన్స్పెక్షన్ అందిస్తుందన్న ఆశ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ సర్కిల్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీకాంతి, డి.ఈ రఘు, ఏ.ఈ రవళి, జలమండలి డీజీఎం సాంబయ్య, మేనేజర్లు రమేష్, సుజయ్, లయోలా కాలేజ్ సిబ్బంది అమర్ రావు, సుధాకర్, బిఆర్ఎస్ నాయకులు డోలి రమేష్, డిల్లీ పరమేష్, శోభన్, ప్రశాంత్, మహేష్ మరియు స్థానిక నివాసితులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కాలే యాదయ్య



**చేవెళ్ల: నవంబర్ 10 (మన వార్త ప్రతినిధి )**చేవెళ్ల సహకార సంఘం కార్యాలయంలో సోమవారం సొసైటీ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డితో కలిసి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కాలే యాదయ్య... మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వం క్వింటాల్ కు రూ.2400 కనీస మద్దతు ధర కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ బోర్డు మెంబర్, మార్కెట్ కమిటీ చైర్మన్, సొసైటీ చైర్మన్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకురాలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, సొసైటీ డైరెక్టర్లు, మాజీ ఉప సర్పంచులు, నాయకులు, రైతులు, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.


## పవిత్ర కార్తీక మాసం శ్రీ పరమేశ్వరునికి ఎంతో ఇష్టమైన శుభ సోమవారం రోజున అన్న ప్రసాద సేవ అత్యంత శుభప్రదం



**–ఉమా శంకర్ రెడ్డి గురు స్వామి...**

**చేవెళ్ల: నవంబర్ 10 ( మన వార్త ప్రతినిధి)**గత నెల 17వ తారీకు చేవెళ్ల మండలం కందవాడ గ్రామం శ్రీ శ్రీ వీరాంజనేయ స్వామి దివ్య ఆశీస్సులతో బయలుదేరిన మన గురు స్వామి మహాపాదయాత్ర బృందం సోమవారం రోజున తమిళనాడు రాష్ట్రం కరూర్ పట్టణంలోని శ్రీ శ్రీ దుర్గా భవాని మాత ఆలయం లో మధ్యాహ్నం భిక్షా కార్యక్రమం కోసం ఆగడం జరిగింది. ఈరోజు ఈ బిక్ష కార్యక్రమాన్ని షాబాద్ మండలం తాళ్లపల్లి గ్రామానికి చెందిన రజిత వారి కుటుంబ సభ్యులు ప్రతాప్ రెడ్డి గురు స్వామి వారి ధర్మపత్ని అశ్విని కుమారులు అభిరాం రెడ్డి, శివాన్స్ రెడ్డి కన్నె స్వామి స్వాములకు అన్న ప్రసాద సేవ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఉమా శంకర్ రెడ్డి గురుస్వామి మాట్లాడుతూ మన గురుస్వామి మహా పాదయాత్ర బృందానికి అన్న ప్రసాద సేవ చేస్తున్న ప్రతాప్ రెడ్డి గురుస్వామి వారి శివాన్ష్ రెడ్డి కన్య స్వామి శ్రీ స్వామివారి దీక్ష తీసుకుని మన పాదయాత్ర బృందానికి ఈరోజు అన్నప్రసాద సేవ చేయడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందని పరమ పావనమైన కార్తీక మాసంలో అందులో శ్రీ శ్రీ పరమశివునికి అత్యంత ఇష్టమైన శుభ సోమవారం రోజున స్వాములకు అన్నప్రసాద సేవ నిర్వహించడం నిర్వహించిన వారిపైన శ్రీ శ్రీ పరమేశ్వర కృపా కటాక్షాలు ఎల్లవేళలా ఉంటాయని మరి మనకు ఈ బిక్షా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ప్రతాప్ రెడ్డి స్వామి 2013లోనే మహా పాదయాత్రగా బండ్లగూడ నుండి శబరిమల వరకు పాదయాత్ర చేసి శ్రీ స్వామివారి దర్శనం చేసుకున్నారని మొదటిసారిగా మనం పాదయాత్రగా బయలుదేరేముందు స్వామి వారి పాదయాత్ర అనుభవాలను నాతో పంచుకున్నారని ఉమా శంకర్ రెడ్డి గురుస్వామి తెలియజేశారు. మనకు ఈ అన్న ప్రసాద సేవ చేసిన ప్రతాప్ రెడ్డి, అశ్విని దంపతులపై వారి కుమారులపై అన్నదాన ప్రభువైన అయ్యప్ప స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మన గురుస్వామి మహా పాదయాత్ర బృందం తరపున అన్నదాన ప్రభువైన శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి వారిని వేడుకుంటున్నట్లు ఉమా శంకర్ రెడ్డి గురుస్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు నస్కల్ గోపాల్ రెడ్డి స్వామి, ఎన్నికేపల్లి ముత్యంరెడ్డి స్వామి, వేమారెడ్డి స్వామి, మనసాన్పల్లి సిద్దు స్వామి, హైతబాద్ మల్లేష్ స్వామి, శంకర్ పల్లి రఘురాంరెడ్డి స్వామి, మణి కాంత్ రెడ్డి స్వామి, శ్రీరామ్నగర్ రఘురాం రెడ్డి స్వామి, రామంతపూర్ శ్రీకాంత్ రెడ్డి స్వామి, ప్రొద్దుటూరు లక్ష్మారెడ్డి స్వామి, మాసోనీ గూడెం లక్ష్మణ్ రెడ్డి స్వామి, కాందవాడ రామిరెడ్డి స్వామి, వివిధ గ్రామాల గురు స్వాములు, స్వాములు, తదితరులు పాల్గొన్నారు.

## చిరుత సంచారం భయాందోళనకు గురైన రైతులు



**చేగుంట నవంబర్ 10 ( మన వార్త ప్రతినిధి)**చేగుంట మండలం జైత్రం తండా, అటవీ ప్రాంతంలో చిరుత సంచారం కలకలం రేపింది. కొంతమంది రైతులు దట్టమైన అడవిలో చెట్టు కింద అటు ఇటు తిరుగుతూ ఉన్న చిరుతను గుర్తించి భయాందోళనకు గురయ్యారు. తండావాసులు అటవీ అధికారులకు సమాచారం ఇచ్చారు. ఈ ప్రాంతంలో రైతులు,ప్రజలు అప్రమత్తమంగా ఉండాలని, అటు వైపు ఎవరూ రావద్దని సూచించారు. అయితే చిరుతను వెంటనే బంధించాలని స్థానికులు కోరుతున్నారు.


## కలకొండ గ్రామ ప్రజల కోసం కరెంటు పోల్ ఎక్కిన సర్పంచ్ అభ్యర్థి కలకొండ చింతపల్లి వెంకటయ్యగౌడ్



**కల్వకుర్తి. నవంబర్ 10. మన వార్త ప్రతినిధి.**మాడుగుల మండలం కలకొండ గ్రామంలో ప్రజా సమస్యలపై నిరంతరం పాటుపడే వ్యక్తి చింతపల్లి వెంకటయ్య గౌడ్.తన సొంత ఖర్చులతో కలకొండ గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది. కొన్ని రోజుల నుండి సీ.సీ కెమెరాలకు కరెంటు సప్లై రాకపోవడంతో ఎవరు కరెంటు పోల్ ఎక్కేవారు లేక పోవడంతో కలకొండ గ్రామ ప్రజల బాగుకోసం దొంగతనాలు జరగకుండా ఉండేందుకు సీ.సీ. కెమెరాల కోసం స్వయంగా కరెంట్ పోల్ ఎక్కిన సర్పంచ్ అభ్యర్థి చింతపల్లి వెంకటేష్ గౌడ్. ఈ సందర్భంగా కలకొండ గ్రామ ప్రజలు మాట్లాడుతూ కలకొండ గ్రామంలో సీ.సీ. కెమెరాలు ఏర్పాటు చేయడమే గొప్ప విషయమని అవి కొన్నిరోజులుగాపనిచేయకపోవడంతో స్వయంగా చింతపల్లి వెంకటయ్య గౌడ్ కరెంటు పోల్ ఎక్కి రిపేర్ చేయడం జరిగిందని ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## 14 ఏళ్లుగా నివేశన స్థలాల కోసం ఎదురుచూస్తున్న ఆరేపల్లి గ్రామస్తులు....

**వేములవాడ నవంబర్ 10 (మన వార్త )** మిడ్ మానేరు రిజర్వాయర్ (రాజరాజేశ్వరి) ముంపునకు గురి అయిన ఆరెపల్లి గ్రామానికి సంబంధించిన దాదాపుగా 600 ఎకరాల వ్యవసాయ భూమిని మిడ్ మానేరు రిజర్వాయర్ లో కోల్పోవడం జరిగింది. దీనితో ఆరెపల్లి గ్రామస్తులు ప్రస్తుతం వ్యవసాయ కూలీలుగా దీనస్థితికి మారడం జరిగింది. వారికి వ్యవసాయం చేసుకోవడానికి వ్యవసాయ భూమి లేదు, కూలికి పోతే


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రెవెన్యూ శాఖ
ఇంటి స్థలము పట్టా

తప్ప బ్రతుకుతెరువు కష్టంగా మారింది. ముంపు గ్రామాల ప్రజల దీనస్థితిగతులు ఒక్కొక్క గ్రామానిది ఒక్కొక్క విధంగా ఉ న్నాయి. ప్రభుత్వం జీవో నెంబర్ 68, 13/07/2009 సంవత్సరం రోజున ఆరేపల్లి గ్రామాన్ని పూర్తి ముంపు గ్రామంగా ప్రకటించి, 04/06/2011 రోజున 219 మందికి ఒక్కొక్కరికి 242 చదరపు గజాల చొప్పున ఆరెపల్లి గ్రామస్తులకు సంకపల్లి గ్రామపంచాయతీ శివారులో పట్టాలు ఇవ్వడం జరిగింది. 2013 సంవత్సరంలో సంకపల్లి శివారులోని సర్వే నెంబర్ 396 లో 12 సంవత్సరాల నుండి ప్రభుత్వం కేటాయించిన స్థలంలో ఉంటున్నట్లుగా ల్యాండ్ పొజిషన్ సర్టిఫికెట్ కూడా కొంతమందికి ఇవ్వడం జరిగింది. కానీ అట్టి స్థలాన్ని మరొక ముంపు గ్రామమైన రుద్రవరం గ్రామస్తులకు నివేషణ స్థలం సరిపోక ఆరెపల్లి గ్రామస్తులకు కేటాయించిన పట్టాలను (నివేషణ స్థలాలను)రుద్రవరం గ్రామస్తులకు కేటాయించగా ప్రస్తుతం రుద్రవరం గ్రామస్తులు ఇండ్ల నిర్మాణం చేసుకొని అట్టి నివేషణ స్థలాలలో వారు నివసిస్తున్నారు. ఆరేపల్లి గ్రామస్తులకు మరొక చోట అనగా ఆర్ అండ్ ఆర్ కాలనీ చింతల్టన గ్రామంలో ఇస్తామని చెప్పి 219 మంది లబ్ధిదారులలో కేవలం 72 మందికి మాత్రమే ఇంటి నివేషణ స్థలాలు కేటాయించి నూతన పట్టాలు అందివ్వడం జరిగింది. మిగిలిన 150 మందికి గత 14 సంవత్సరాలుగా నీవేషణ స్థలాల పట్టాల కోసం ఆరేపల్లి గ్రామస్తులు ఎదురుచూస్తున్నారు. స్థానిక తాసిల్దార్ కు, వేములవాడ ఆర్డీవోకు, రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కు, స్థానిక శాసనసభ్యునికి పలుమార్లు వినతి పత్రాలు సమర్పించిన సమస్య నేటికీ పరిష్కారం కాకపోవడం విచిత్రమైన పరిస్థితి నెలకొని ఉందని. ఏ ప్రభుత్వ అధికారి కూడా 14 సంవత్సరాల నుండి ఈ నివేషణ స్థలాల సమస్య పరిష్కారం చేయకుండా నేటి వరకు లబ్ధిదారులకు న్యాయం చేయడం లేదు అని, ఇప్పటికైనా ప్రభుత్వాధికారులు స్పందించి ఆరపల్లి గ్రామస్తులకు 150 మందికి ఇండ్ల స్థలాలు ఆర్ అండ్ ఆర్ కాలనీ చింతల్టన గ్రామంలో కేటాయించాలని గ్రామస్తులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## మైనార్టీల పట్ల సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు వెనక్కు తీసుకోవాలి జుబేర్ పాషా

**గజ్వేల్ నవంబర్ 10 మన వార్త ప్రతినిధి** మైనారిటీలు అంటే కాంగ్రెస్ అని, కాంగ్రెస్ లేనిదే ముస్లిం లు లేరని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడటం విడ్డురంగా ఉందని రేవంత్ రెడ్డి మైనార్టీల పట్ల చేసిన



వ్యాఖ్యలను ఉపసంహరించుకొని ముస్లింలకు క్షమాపణ చెప్పాలని బీఆరెస్ రాష్ట్ర మైనారిటీ సెల్ నాయకుడు జుబేరు పాషా మరియు పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా డిమాండ్ చేశారు, సోమవారం గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆరెస్ రాష్ట్ర మైనారిటీ సెల్ నాయకుడు జుబేర్ పాషా మీడియా సమావేశం నిర్వహిచారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో మైనారిటీల పాత్ర కీలకమైందని కొనియాడారు. గత బీఆరెస్ హయాంలో హెూమ్ శాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రిగా చేసి మైనారిటీలను గౌరవించ్చిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో ముస్లింలకు ఒరిగిందేమి లేదని, గొప్పలు తప్ప ఎలాంటి పథకాలను మైనారిటీల కోసం అందించలేదన్నారు ఎంతో మంది సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో ఉండగా ఎలాంటి అనుభవం లేని అజారుదిన్ ను మంత్రిగా చేసిందని, కేవలం జూబ్లీహిల్స్ బై ఫోల్ లో మైనారిటీల మెప్పు కోసం ఆ పార్టీ యత్నిస్తుందని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ బై పోల్లో బీ ఆరెస్,మాగంటి సునీత గెలుపు ఖాయం అని ధీమావ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కాజా విరాసద్ అలీ, సయ్యద్ యూసఫ్ ఉద్దీన్, మాజీ కోఆప్షన్లు ఇక్బాల్, పర్వేజ్ ఉమర్, గులాం, మాజీ ఎంపిటిసి రియాజ్,అహ్మద్, వాజిద్, జమీల్, అల్తాఫ్, బాబా, షేర్ అలీ, పాషా, నవాజ్, జహంగీర్ , అక్రమ్, తదితరులు పాల్గొన్నారు

## మేడిపల్లి మల్లికార్జున స్వామి దేవస్థానంలో భక్తులందరికీ అన్నప్రసాదం



**కోరుట్ల, నవంబర్ 10 (మన వార్త ప్రతినిధి) :** మెట్‌పల్లి మండలం మూడు బొమ్మల మేడిపల్లి గ్రామంలో ఆదివారం భారీగా జరిగిన తొలి బోనాల ఉత్సవాలతో మల్లికార్జున స్వామి దేవాలయంలో ఆధ్యాత్మికోల్లాసంతో మార్మోగింది. యాదవ సంఘం, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించిన ఈ పండుగను భక్తులు అత్యంత ఉత్సాహంగా జరుపుకున్నారు. మహిళలు బోనాలతో ఊరేగింపుగా బయలుదేరి స్వామివారిని దర్శించుకోవగా, ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు, నైవేద్యాలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో సోమవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాదం ఏర్పాటు చేశారు. ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారికి నమస్కరించిన అనంతరం ప్రసాదాన్ని స్వీకరించారు. అన్నప్రసాదం పంపిణీ వేడుకలో యాదవ సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు, కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు. ప్రారంభోత్సవం తరువాత మొదటిసారిగా నిర్వహించిన బోనాలు, అన్నప్రసాదం కార్యక్రమాలు విజయవంతంగా ముగియడం పట్ల గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో జైలు శిక్ష ,జరిమానా...

**-మద్యం సేవించి వాహనాలు నడిపిన 09 మందికి 90,000 వేల రూపాయల జరిమానా**




**గజ్వేల్ నవంబర్ 10 మన వార్త ప్రతినిధి** గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం గజ్వేల్ పట్టణంలో పిడిచెడ్ రోడ్, క్యాసారం ఎక్స్ రోడ్, తూప్రాన్ రోడ్, ముట్రాజ్ పల్లి రోడ్డు, సంగాపూర్ రోడ్, మరియు ఔటర్ రింగ్ రోడ్డు పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా 05 మంది మద్యం సేవించి వాహనాలు నడుపు తుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా లిఈరోజు గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీమతి స్వాతి గౌడ్, మేడమ్ ముందు హాజరు పరచగా విచారణ చేసి 9 మందికి 90,000/- వేల రూపాయల జరిమానా, మరియు ఒక్కరికి 4 రోజుల జైలు శిక్ష, ఇద్దరికీ 3 రోజుల జైలు శిక్ష, 3,000/- రూపాయల జరిమానా విధించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ మురళి మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవద్దు అని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించచడం జరుగుతుంది అని అన్నారు.

# మెట్ పల్లి కోనేరుకు జాతీయ గుర్తింపు




**-స్వచ్ఛతా హీ సేవలో తెలంగాణ తరఫున ఎంపిక...**

**కోరుట్ల, నవంబర్ 10 ( మన వార్త ప్రతినిధి ) :** దేశవ్యాప్తంగా శుభ్రతకు ప్రాధాన్యం ఇస్తూ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'స్వచ్ఛతా హీ సేవ' కార్యక్రమంలో మెట్ పల్లి పట్టణం అరుదైన గౌరవాన్ని సాధించింది. ప్రాంతంలోని అతి పురాతనమైన శ్రీ చెన్నకేశవ స్వామినాథ ఆలయ ప్రాంగణంలోని కోనేరు, తెలంగాణ రాష్ట్రం తరఫున ఎంపికై జాతీయ స్థాయిలో గుర్తింపు పొందింది. సెప్టెంబర్ 17 నుంచి 16 రోజులపాటు కొనసాగిన ఈ కార్యక్రమంలో భాగంగా పురపాలక సిబ్బంది కోనేరులో పేరుకుపోయిన చెత్తను పూర్తిగా శుభ్రం చేశారు. ఆ శుభ్రపరిచే పనికి ముందు మరియు తర్వాత తీసిన ఫోటోలను పురపాలక కమిషనర్ సూచనల మేరకు డైరెక్టర్ కార్యాలయ సైట్‌కి పంపించారు. సిడిఎమ్‌ఏ కార్యాలయం ఆ వివరాలను పరిశీలించి, కోనేరుకు సంబంధించిన సమాచారాన్ని కేంద్ర ప్రభుత్వానికి పంపింది. దీంతో, కేంద్ర ప్రభుత్వం మెట్ పల్లి కోనేరును 'స్వచ్ఛతా హీ సేవ' అధికారిక వెబ్‌సైట్‌లో ప్రదర్శించింది. ఈ విశిష్ట గుర్తింపు మెట్ పల్లి బల్దియాకు లభించడం పట్ల పురపాలక కమిషనర్ సంతోషం వ్యక్తం చేశారు. శుభ్రతా కార్యక్రమంలో పాత్ర వహించిన సిబ్బందిని ఆయన అభినందిస్తూ, "పురాతన కోనేరును సంరక్షణ చేయటం ద్వారా నగరానికి జాతీయ గౌరవం దక్కింది" అన్నారు.

## షోషల్ మీడియా లో తప్పుడు కతనాలు పోస్ట్ చేస్తే కఠిన చర్యలు



**కొడిమ్యాల:నవంబర్ 10 మన వార్త ప్రతినిధి** శ్రీబండి సంజయ్ కుమార్, మినిస్టర్ ఆఫ్ స్టేట్ ఫర్ హెూమ్ అఫైర్స్ ఆఫ్ ఇండియా వ్యక్తిగత విషయాల పైన సోషల్ మీడియా నందు మ్యక శేఖర్ అను వ్యక్తి తన యొక్క ఫేస్బుక్ అకౌంట్ ద్వారా అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గాను బండ నరసింహారెడ్డి, బిజెపి మండల ప్రెసిడెంట్ ఫిర్యాదు మేరకు అట్టి వ్యక్తిపై కొడిమ్యాల ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మండల ప్రజలకు సోషల్ మీడియాను తప్పుడుగా ఉపయోగిస్తూ వ్యక్తులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ ఐ సందీప్ తెలిపారు

## మేడిపల్లి లో సిటీ ట్రైనింగ్ సెంటర్ కు శంకుస్థాపన చేసిన డీజీపీ శివధర్ రెడ్డి

**తెలంగాణ స్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, నవంబర్ 10, మనవార్త.** మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా మేడిపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న కమిషనరేట్ ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి పర్యటించి, దివిస్ లేబరేటరీ సౌజన్యంతో నిర్మిస్తున్న సిటీ ట్రైనింగ్ సెంటర్ శంకుస్థాపన కార్యక్రమంలో సీపి సుధీర్ బాబుతో కలిసి భూమి పూజలో పాల్గొని సిటీ ట్రైనింగ్ సెంటర్ కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పోలీసు సిబ్బందికి నాణ్యమైన శిక్షణ అందించడమే




ప్రధాన లక్ష్యంగా, ప్రజల భద్రత, సద్వ్యవస్థా పాలనలో పోలీసుల పాత్ర మరింత బలపడేలా ట్రైనింగ్ సెంటర్ ఉపయోగపడుతుందని డీజీపీ పేర్కొన్నారు. రోడ్ సేఫ్టీ, సైబర్ క్రైమ్ అనే సామాజిక సమస్యలుగా మారిపోయాయనీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి సూచించారు. రోడ్ సేఫ్టీ, సైబర్ క్రైమ్ లాంటి విషయాలపై తమ సిబ్బందికి రాష్ట్ర వ్యాప్తంగా సిటీ ట్రైనింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సెల్ ఫోన్ చేతిలో ఉన్న ప్రతిఒక్కరూ సైబర్ క్రైమ్ బాధితులుగా మారే అవకాశం ఉన్నదనీ, సైబర్ నేరాలు, డిజిటల్ అరెస్టు లాంటి వంటి వాటి పట్ల సామాన్య ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిజిపి తెలిపారు. రోడ్ సేఫ్టీ గురించి ప్రజలు అనుక్షణం జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందనీ, రోడ్ సేఫ్టీ ప్రమాణాలు పాటించి తాము, తమ కుటుంబ సభ్యులు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ ఉన్నతాధికారులు అందరూ పాల్గొన్నారు.

# అన్నపై తమ్ముడు గొడ్డలితో దాడి....

**మొయినాబాద్ నవంబర్ 10:మన వార్త ప్రతినిధి** ఫోను విషయంలో గొడవపడి తీవ్ర ఆవేశముతో అన్నపై గొడ్డలితో దాడి చేసిన ఘటన మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని పెద్ద మంగళారం గ్రామానికి చెందిన చింతల పాపయ్య తనకు ఇద్దరు కుమారులు, చిన్న కుమారుడైన చింతల మల్లేష్ (పండు) వయస్సు (18) గత కొన్ని రోజులుగా మద్యం సేవించి తరచు గొడవలు సృష్టిస్తున్నాడు. ఆదివారం రాత్రి మొబైల్ విషయంలో తన అన్న చింతల వెంకటేష్ వయస్సు (23)తో ఘర్షణకు దిగాడు. ఆవేశముతో ఉన్న మల్లేష్ ఇంట్లో ఉన్న గొడ్డలి తీసుకుని తన అన్న వెంకటేష్ తలపై గొడ్డలితో దాడి చేశాడు. ఈ దాడిలో తీవ్ర గాయపడిన వెంకటేష్ ను కుటుంబ సభ్యులు గ్రామస్తుల సహాయంతో చికిత్స కోసం ఉస్మానియా హాస్పిటల్ కు తరలించారు. ప్రస్తుతం వెంకటేష్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నాడని, ఫిర్యాదుదారులు పోలీసులకు తెలిపారు. ఫిర్యాదుదారులు తెలిపిన వివరాల ప్రకారం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించండి...



**- మంత్రి పొన్నం ప్రభాకర్...**

**జమ్మికుంట, నవంబర్ 10( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమిక బాలికల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ అయిన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఉన్నతాధికారులను ఆదేశించారు. సోమవారం ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం తిని అస్వస్థతకు గురైన విధ్యార్దుల ఆరోగ్య పరిస్థితి గురించి ఆరా తీశారు. ఉన్నతాధికారులతో పాటు స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేశిని కోటిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముందు విద్యార్థుల ఆరోగ్యం ముఖ్యమని వారికి మంచి వైద్య చికిత్స అందించాలని, వారి ఆరోగ్యం పట్ల అధికారులు ఎప్పటికి అప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మధ్యాహ్న భోజనం నాసిరకంగా ఉందని నిర్ధారణ అయితే ఎవరిని ఉపేక్షించేది లేదన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన భోజనం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మరో మారు ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే సహించేది లేదన్నారు.

# తోల్కట్ట ప్రభుత్వ పాఠశాలలో చోరీ కలకలం

**–కేసు నమోదు చేసిన పోలీసులు...**

**మొయినాబాద్ నవంబర్ 10:మన వార్త ప్రతినిది,** ప్రభుత్వ పాఠశాలలో గుర్తు తెలియని వ్యక్తులు స్కూల్ తలుపులు పగలగొట్టి ల్యాప్ టాప్ పరికరాలు ఎత్తుకెళ్లిన ఘటన మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మొయినాబాద్ మండల పరిధిలోని తోల్కట్టలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు శుక్రవారం మధ్యాహ్నం 3:20 గంటల సమయంలో స్కూల్ తలుపులకు తాళాలు వేసి వెళ్లారు. పాఠశాలలో ఆయాగా పనిచేస్తున్న లక్ష్మి ఆమె భర్త కిష్టయ్య ఆదివారం సాయంత్రం సుమారు 5 గంటల ప్రాంతంలో పాఠశాలకు చేరుకున్నారు. అదేరోజు కంప్యూటర్ గదిని వారు పరిశీలించగా..తలుపులు పగలగొట్టినట్లు ఉండడంతో వారు వెంటనే సమాచారాన్ని ప్రధానోపాధ్యాయులు కె.రాములకు తెలియజేశారు. సోమవారం ఉదయం 8:30 గంటలకు ప్రధానోపాధ్యాయులు కె.రాములు పాఠశాలకు చేరుకొని కంప్యూటర్ గదిని పరిశీలించగా 5 ల్యాప్ టాప్ లు, ప్రొజెక్టర్, సీపీయు, కీబోర్డులు, వైర్లు మొదలైన పరికరాలు దుండగులు దొంగలించారని పోలీసులకు తెలిపారు. ఫిర్యాదుదారుడు తెలిపిన వివరాల ప్రకారం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# విద్యా వ్యవస్థ గాలిలో దీపంలా తయారైంది..

**–ఎర్రబెల్లి సంపత్ రావు బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు...**

**–అస్వస్థతకు గురైన విద్యార్థులను పరామర్శించిన బిజెపి నాయకులు...**

**జమ్మికుంట, నవంబర్ 10( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట పట్టణంలోని బాలికల పాఠశాలలో మధ్యాహ్న భోజనం వికటించి విద్యార్థులు అస్వస్థతకు గురై జమ్మికుంటలోని ప్రభుత్వ దావఖానాలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు జమ్మికుంట పట్టణ బిజెపి మాజీ అధ్యక్షుడు మల్లేష్ బిజెపి నాయకులతో కలిసి ప్రభుత్వ హాస్పిటల్ కి వెళ్లి విద్యార్థులను పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితి గురించి డాక్టర్లను అడిగి తెలుసుకోవడం జరిగింది. అనంతరం జిల్లా ఉపాధ్యక్షులు సంపత్ రావు, జీడి మల్లేష్ మీడియాతో మాట్లాడుతూ ఈరోజు విద్యార్థులు అస్వస్థత



గురు కావడానికి ప్రధాన కారణం నాణ్యమైన ఆహారం అందించకపోవడమేనని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యా వ్యవస్థను పూర్తిగా గాలికి వదిలేసిందని బిజెపి నాయకులు మండిపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చిన తర్వాత ఇలాంటి ఘటనలు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్నప్పటికీ ప్రభుత్వానికి చీమకుట్టినట్టు లేదని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం సరైన సమయంలో మధ్యాహ్న భోజనం వండే వారికి మెస్ చార్జీలు ఇవ్వని కారణంగా వారు నాసిరకం భోజనాలు పిల్లలకు పెడుతున్నారని, విద్యార్థులు తల్లిదండ్రులు భోజనం మంచిగా లేదని నిలదీస్తే మాకు ప్రభుత్వం నుండి వచ్చే డబ్బులు సమయానికి రావడం లేదని ఇంతకుమించి మేము ఏం చేయలేమని మధ్యాహ్న భోజన వండిపెట్టే వాళ్ళు బహిరంగంగా చెబుతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని వాపోయారు. రెండు సంవత్సరాల కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రి లేకపోవడం బాధాకరమని,విద్య పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనమని చురకంటించ్చారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మధ్యాహ్న భోజనం వండి పెట్టే వారికి మెస్ బిల్లులు చెల్లించి, విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని బిజెపి నాయకులు సుచించారు. ఈరోజు జరిగిన సంఘటనకు బాధాకరమని, బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులను పరామర్శించిన వారిలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, జమ్మికుంట పట్టణ బిజెపి మాజీ అధ్యక్షుడు జీడిమల్లేష్, ఇల్లందకుంట మండల మాజీ అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి, బిజెపి నాయకులు కోరే రవీందర్, పల్లపు రవి, అప్ప మధు యాదవ్, తుడి రవిచంద్ర రెడ్డి, మోతె స్వామి, ఇటికాల సరూప, రావుల శ్రీనివాస్, మోడె రాజు, బూరుగుపల్లి రామ్, శనిగరపు రవి, దేవులపల్లి నవీన్, కొండపర్తి ప్రవీణ్, ఉడుగుల మహేందర్, అప్పల రవీందర్, పుల్లూరి ప్రశాంత్, లాకిడి, రాజు బొంతల అమరేందర్, పసుపునుటి శివ,గట్టు రాకేష్, లొకిని శివ, మిల్కూరి రాజు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థుల ఆరోగ్య పరిస్తితి తెలుసుకున్న మాజి చైర్మెన్...

**జమ్మికుంట, నవంబర్ 10( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఫుడ్ పాయిజన్ అయిన విషయం తెలిసిన వెంటనె మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు జమ్మికుంట సివిల్ హాస్పిటల్ కి వెళ్ళి విద్యార్థుల యోగ క్షేమాలు అడిగి




తెలుసుకున్నారు.విద్యార్థులకు మెరుగైన చికిత్స అందించాలని కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం లో వరుసగా ఇలాంటి సంఘటనలు జరుగుతున్నా ఈ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తు ఉండడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ప్రభుత్వం తీరు మరియు అధికారులపై తీవ్రంగా మండిపడ్డారు.ఈ ఘటనకు కారనమైన వారిపై తక్షణమే చర్యలు తీసుకొవాలని వారు డిమాండ్ చేశారు.వీరితో పాటు జమ్మికుంట సింగిల్ విండో చైర్మన్ పొనగంటి సంపత్,మాజీ కౌన్సిలర్లు దయ్యాల శ్రీనివాస,కల్వల దీప్తి–కిషన్ రెడ్డి,గాజుల భాస్కర్,పాతకాల రమేశ్,బీ ఆర్ ఎస్ నాయకులు భోగం వెంకటేష్,మంద రాజేశ్,పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీని కుదిపిన కార్ బ్లాస్ట్

మొదటి పేజీ తరువాత...



ప్రభుత్వ యంత్రాంగం అలర్ట్ – ఎన్ఐఏ రంగంలోకి... పేలుడు వార్త వెలువడిన వెంటనే ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో మాట్లాడి పరిస్థితిని సమీక్షించారు. వెంటనే అమిత్ షా ఢిల్లీ పోలీసు కమిషనర్ సతీశ్ గొల్చా, ఐబీ చీఫ్ తపన్ డేకా, ఎన్ఐఏ డీజీ సదానంద్ వసంత్‌కు ఆదేశాలు జారీ చేసి, ఘటనా స్థలానికి ప్రత్యేక దర్యాప్తు బృందాలను పంపించారు. ఎన్ఐఏ ఇప్పటికే కేసు దర్యాప్తు చేపట్టి పేలుడు స్వరూపం, ఉగ్రవాద కోణాలను విశ్లేషిస్తోంది. స్థానిక పోలీసులతో పాటు ఇంటెలిజెన్స్ వర్గాలు కూడా సమగ్ర విచారణలో నిమగ్నమయ్యాయి. – రెస్క్యూ ఆపరేషన్‌కు సవాళ్లు – రద్దీ ప్రాంతం ప్రభావం...ఎర్రకోటే చుట్టుపక్కల ప్రాంతం ఎప్పుడూ జనసంచారం ఎక్కువగా ఉండటంతో రక్షణ చర్యలకు ఆటంకం ఏర్పడింది. అయినప్పటికీ, అగ్నిమాపక సిబ్బంది, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు వేగంగా స్పందించి మంటలను అదుపులోకి తెచ్చాయి. గాయపడిన వారిని సమీప ఎల్ఎన్‌జేపీ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు కొందరి పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు. ఇదిలా ఉండగా, నాగ్‌పూర్‌లోని ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయం సహా పలు కీలక ప్రదేశాల్లో రక్షణ వ్యవస్థను మరింత బలోపేతం చేశారు. – ఉగ్రదాడి కోణం ఫరీదాబాద్ ఆపరేషన్‌తో పెరిగిన అనుమానాలు...సోషల్ మీడియాలో ఈ దాడి వెనుక ఉగ్రవాదుల చేతులున్నాయన్న ప్రచారం జోరుగా



సాగుతోంది. అధికారిక ప్రకటన రానప్పటికీ, అదే రోజు ఉదయం జరిగిన ఒక పెద్ద ఆపరేషన్ దర్యాప్తును మరింత మలుపు తిప్పుతోంది. ఢిల్లీ–ఎన్సీఆర్ సమీపంలోని ఫరీదాబాద్‌లో జమ్మూకశ్మీర్ పోలీసులు చేసిన దాడిలో జైషే మహ్మద్ (జీఎమ్), అన్సార్ ఘజ్వత్–ఉల్–హింద్‌కు చెందిన ఏడుగురు తీవ్రవాదులను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి 2,900 కిలోల పేలుడు పదార్థాలు, ఏకే–47లు, పిస్టళ్లు, టైమర్లు భారీగా స్వాధీనం కావడం దేశ భద్రతా సంస్థలను కలవరపెడుతోంది. – ఎన్నికల ముందు విధ్వంసం – వ్యూహాత్మక కుట్ర అనుమానాలు...బీహార్ అసెంబ్లీ ఎన్నికల రెండో దశకు ఒక్కరోజు ముందు రాజధానిలో ఇలాంటి పేలుడు జరగడం దేశవ్యాప్తంగా ఆందోళన పరిస్థితులను తీసుకువచ్చింది. కీలక రాజకీయ సమయాల్లో ఉగ్రవాద శక్తులు ఎప్పటికప్పుడు రుగ్మతలు సృష్టించేందుకు ప్రయత్నిస్తాయన్న భావన మరోసారి బలపడుతోంది. దాడి నేపథ్యంలో దర్యాప్తు సంస్థలు ఉగ్రవాద సంబంధాలు, కుట్రలు, దేశాన్ని అస్థిరపరిచే శక్తుల పాత్రపై ముమ్మరంగా పరిశీలిస్తున్నాయి. త్వరలోనే ఘటనపై కేంద్రం కీలక ప్రకటన చేసే అవకాశాలు ఉన్నాయని సమాచారం.

# నిరాశపరిచిన లెన్స్‌కార్ట్...

**–నష్టాలతో లిస్టింగ్.. సీఈఓ ఎమోషనల్ పోస్ట్...**

**న్యూఢిల్లీ,** ప్రముఖ కళ్లజోళ్ల విక్రయ సంస్థ లెన్స్‌కార్ట్ సొల్యూషన్స్ లిమిటెడ్ ఇన్వెస్టర్లను తీవ్ర నిరాశకు గురిచేసింది. ఈ సంస్థ షేర్లు సోమవారం స్టాక్ మార్కెట్‌లలో లిస్టింగ్ అయ్యాయి. దలాల్ స్ట్రీట్‌లోకి నష్టాలతో ఎంట్రీ ఇచ్చాయి. అడుగు పెట్టడంతోనే ఇన్వెస్టర్లను నిండా




ముంచేశాయి. లిస్టింగ్ గెయిన్స్ అందుకోవాలని చూసిన వారికి ఇది తీవ్ర నిరాశే అని చెప్పవచ్చు. ఇష్యూ ధర రూ. 402గా ఉండగా జాతీయ స్టాక్ ఎక్స్చేంజీ ఎన్ఎస్ఈలో రూ. 7 డిస్కౌంట్‌తో రూ. 395 వద్ద లిస్టింగ్ అయింది. ఇక బాంబే స్టాక్ ఎక్స్చేంజీ బీఎస్ఈలో 3 శాతం డిస్కౌంట్‌తో రూ. 12 తక్కువకు రూ. 390 వద్ద షేర్లు ట్రేడింగ్ మొదలు పెట్టాయి.అయితే ఆ తర్వాత లెన్స్‌కార్ట్ స్టాక్ కోలుకుంది. స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ ఇంట్రాడే కనిష్ఠ స్థాయి నుంచి చూస్తే 15 శాతం మేర పెరిగింది. ప్రస్తుతం 1.7 శాతం లాభంతో రూ. 407 స్థాయిలో ట్రేడింగ్ అవుతోంది. ఎంట్రీలోనే 10 కోట్ల మేర షేర్ల చేతులు మారినట్లు గణాంకాలు చెబుతున్నాయి. ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం చూసుకుంటే లెన్స్ కార్ట్ మార్కెట్ విలువ రూ. 71 వేల కోట్లుగా ఉంది. మొత్తం రూ. 4000 కోట్ల విలువైన షేర్లు ట్రేడింగ్ అయ్యాయి.లెన్స్‌కార్ట్ సంస్థ రూ. 7278 కోట్లు సమీకరించేందుకు గానూ 9.97 కోట్ల షేరలను విక్రయించింది. అయితే, అనూహ్యంగా 281 కోట్ల షేర్ల కోసం బిడ్లు దాఖలవడం గమనార్హం. క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ బయ్యర్ కోటాలో 40.35 రెట్లు ఎక్కువ సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. ఇక నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల కోటా 18.23 రెట్లు ఓవర్ సబ్‌స్క్రైబ్ అయింది. రిటైల్ విభాగంలో 7.54 రెట్లు అధికంగా బిడ్లు వచ్చాయి. ఈ ఐపీఓ ధరల శ్రేణి రూ. 382– రూ. 402గా నిర్ణయించారు.సీఈఓ ఎమోషనల్ పోస్ట్ లెన్స్‌కార్ట్ షేర్ల లిస్టింగ్ వేళ ఆ కంపెనీ సీఈఓ పీయూష్ బన్సల్ సోషల్ మీడియా వేదికగా ఎమోషనల్ పోస్ట్ చేశారు. ‘ లెన్స్‌కార్ట్ దలాల్ స్ట్రీట్‌లో గంట మోగిస్తోంది. ఇది నాకు ముగింపు కాదు. ఇదే ప్రారంభం అనిపిస్తోంది. కొత్త అధ్యాయం ప్రారంభిస్తోన్న ఈ టైంలో భారత్‌ను అందులో భాగం చేయాలనుకుంటున్నాము. మీరు లెన్స్‌కార్ట్ కళ్లద్దాలను ఎప్పుడైనా ధరిస్తే ఒక సెల్ఫీ తీసి అనే హ్యాష్ ట్యాగ్‌తో షేర్ చేయండి’ అని ఆయన కోరారు. తమ టీమ్ సభ్యులు, వినియోగదారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్న రెవెన్యూ అధికారులు

–పైప్ లైన్ పనులు నిలిపివేసి ప్రభుత్వ సూచిక బోర్డ్ ఏర్పాటు...

–బాధ్యులపై కఠిన చర్యలు...

–మొయినాబాద్ తహసీల్దార్ కె. గౌతమ్ కుమార్...

**మొయినాబాద్, నవంబర్ 10:మన వార్త ప్రతినిధి** మొయినాబాద్ మండలం లోని అమ్డాపూర్ గ్రామ రెవెన్యూ పరిదిలోని ప్రభుత్వ భూమి సర్వే నేం 33 సుమారు 0–25 గుంటల భూమిని పక్కన భూమి వున్న వ్యక్తి కబ్జా చేసి తన భూమిలో కలిపి వేసి పైపు లైన్ వేయడం జరుగుతుందని గ్రామస్తుల పిర్యాదు మేరకు తహసీల్దార్ కె. గౌతమ్ కుమార్ రెవెన్యూ సిబ్బందితో కలిసి కబ్జా జరుగుతున్న స్థలాన్ని పరిశీలించి పనులను నిలిపివేయించారు. విచారణ అనంతరం అట్టి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని ప్రభుత్వ సూచిక బోర్డ్ ఏర్పాటు చేయడం జరిగినది. ప్రభుత్వ భూములను ఎవ్వరూ కబ్జా చేసిన కఠిన చర్యలు తప్పవని క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించడం జరిగినది.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కె. గౌతం కుమార్ తో పాటు రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజేశ్, సర్వేయర్ జలజ, జీపీఓ రాజేశ్వర్ మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు..

# 'డ్యూడ్' మూవీ ఇప్పుడు ఓటీటీలోకి!




**హైదరాబాద్,** కోలీవుడ్ యువ హీరో ప్రదీప్ రంగనాథన్ క్రేజ్ గురించి చెప్పాల్సిన పనిలేదు. దర్శకుడిగా కెరీర్ ప్రారంభించిన ఈ టాలెంటెడ్ ఆర్టిస్ట్, ఇప్పుడు హీరోగా సక్సెస్‌ఫుల్ జర్నీ కొనసాగిస్తున్నాడు. 'లవ్ టుడే', 'డ్రాగన్' చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్న ప్రదీప్, తాజాగా 'డ్యూడ్ ' సినిమాతో మరో బిగ్ హిట్ సాధించాడు. అక్టోబర్ 17న విడుదలైన డ్యూడ్ సినిమా థియేటర్స్‌లో ఘన విజయం సాధించింది. కొత్త దర్శకుడు కీర్తిశ్వరన్ దర్శకత్వంలో, ప్రముఖ బ్యానర్ మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణంలో వచ్చిన ఈ సినిమా యువతను విపరీతంగా ఆకట్టుకుంది. రొమాంటిక్ ట్రయాంగిల్ లవ్ స్టోరీగా తెరకెక్కిన ఈ చిత్రంలో ప్రదీప్ రంగనాథన్ తన చక్కటి నటనతో ఆకట్టుకోగా, హీరోయిన్ మమితా బైజు తన అందం, నటనతో ప్రేక్షకుల హృదయాలను దోచుకుంది. డ్యూడ్ సినిమా విడుదలైన రెండు వారాల్లోనే ?100 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసి సరికొత్త రికార్డు నమోదు చేసింది. అంతకు ముందు ప్రదీప్ నటించిన డ్రాగన్ చిత్రం తొలి రోజే ?14 కోట్లు మాత్రమే వసూలు చేయగా, డ్యూడ్ మాత్రం మొదటి రోజు నుంచే ?22 కోట్లకు పైగా రాబట్టి కలెక్షన్లలో దూసుకెళ్లింది. థియేటర్లలో విజయవంతమైన రన్ తర్వాత ఇప్పుడు డ్యూడ్ ఓటీటీకి సిద్ధమైంది. సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టిన అనేక రూమర్లకు తెరదించుతూ, సినిమా టీమ్ అధికారిక ప్రకటన చేసింది. నవంబర్ 14న నెట్‌ఫ్లిక్స్‌లో 'డ్యూడ్' స్ట్రీమింగ్‌కు రానుంది. ఈ చిత్రం తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళం భాషల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే నెట్‌ఫ్లిక్స్‌లో విడుదల పోస్టర్ కూడా విడుదలైంది, దీంతో అభిమానుల్లో ఉత్సాహం నెలకొంది. చిత్రానికి కీర్తిశ్వరన్ దర్శకత్వం వహించగా, ప్రదీప్ రంగనాథన్, మమితా బైజు ,శరత్ కుమార్, రోహిణి, నేహా శెట్టి, హృదు హరూన్ ప్రధాన పాత్రలు పోషించారు. ప్రదీప్ నటన, కామెడీ టైమింగ్, కొత్త కథన శైలి, యూత్ కనెక్ట్ ఈ సినిమాకు మేజర్ ప్లస్ పాయింట్స్‌గా మారాయి. థియేటర్లలో హిట్టయిన డ్యూడ్ ఇప్పుడు ఓటీటీ ప్లాట్‌ఫారమ్‌లో మరింత రేంజ్ హిట్ అవ్వడం ఖాయం అని ఫ్యాన్స్ అంటున్నారు. నవంబర్ 14 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో "డ్యూడ్" స్ట్రీమింగ్ కానుండగా, సినిమా చూడకుంటే ఓటీటీలో చూసి ఎంజాయ్ చేయండి.

# విజయ్ తనయుడు దర్శకుడిగా డెబ్యూ మూవీ..



**-ఆకట్టుకుంటున్న ఫస్ట్ లుక్ పోస్టర్...**

**హైదరాబాద్,** టాలీవుడ్ యంగ్ హీరో సందీప్ కిషన్ మరోసారి పవర్ ప్యాక్డ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. అయితే ఈ సినిమాతోనే తమిళ స్టార్ విజయ్ కుమారుడు జాసన్ సంజయ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఇప్పటికే షూటింగ్ శరవేగంగా సాగుతుండగా, తాజాగా చిత్ర బృందం టైటిల్ మరియు ఫస్ట్ లుక్‌ను విడుదల చేసింది. సినిమా టైటిల్‌ను 'సిగ్మా గా ఫిక్స్ చేశారు. విడుదల చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్‌లో సందీప్ కిషన్ బంగారం, నగదు కట్టలపై చేతికి కట్టు కట్టుకుని సీరియస్ లుక్‌లో కనిపిస్తున్నారు. ఆయన కళ్లల్లో కనిపిస్తున్న యాంగర్, ఇంటెన్సిటీ ఈ మూవీ టోన్‌ను స్పష్టంగా చెబుతోంది. సందీప్ ఇప్పటివరకు చేసిన రోల్స్ కంటే భిన్నంగా, ఈసారి పూర్తి స్థాయి యాక్షన్ ప్యాక్డ్ అవతారంలో కనిపించనున్నారు. ఫ్యాన్స్ ఈ లుక్‌పై ఫిదా అవుతున్నారు. సమాచారం ప్రకారం, సిగ్మా ఒక ట్రెజర్ హంట్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతోంది. సస్పెన్స్, యాక్షన్, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో కూడిన ఈ మూవీ విజువల్‌గా గ్రాండ్‌గా ఉండబోతోందని చిత్ర బృందం చెబుతోంది. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సుభాస్కరన్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ప్రాజెక్ట్ ప్రారంభం నుంచే భారీ అంచనాలు నెలకొన్నాయి. తమిళ స్టార్ దళపతి విజయ్ కుమారుడు జాసన్ సంజయ్ ఈ సినిమాతో దర్శకుడిగా ఎంట్రీ ఇస్తుండటం మరింత స్పెషల్. ఇప్పటికే స్క్రిప్ట్ వర్క్, విజువల్స్ విషయంలో ఆయన చూపుతున్నప్రత్యేక దృష్టి సినీ వర్గాల్లో చర్చనీయాంశమవుతోంది. తొలి సినిమానే పాన్ ఇండియా రేంజ్‌లో ప్లాన్ చేయడం ద్వారా ఆయన సీరియస్ ఫిల్మ్‌మేకర్‌గా కనిపిస్తున్నారు. 'మైఖేల్', 'టెనెట్' తరహాలో ఆ యాక్షన్-ఇంటెన్స్ జానర్‌లో సిగ్మా సినిమా సందీప్ కెరీర్‌లో మరో మైలురాయిగా నిలవబోతుందని ట్రేడ్ సర్కిల్స్ అభిప్రాయం. అనే ట్యాగ్‌లైన్ పోస్టర్‌లో కనిపించడం సినిమాపై ఆసక్తి మరింత పెంచింది. సందీప్ కిషన్ జాసన్ సంజయ్ కాంబినేషన్‌లో వస్తున్న 'సిగ్మా' త్వరలోనే థియేటర్స్‌లో సందడి చేయబోతోంది. ట్రెజర్ హంట్, హై వోల్టేజ్ యాక్షన్, ఎమోషన్ కలగలిపిన ఈ మూవీ 2025లో టాలీవుడ్‌లో బిగ్ బ్లాస్టర్ అవ్వడం ఖాయం అని సినీ వర్గాలు చెబుతున్నాయి!


# తండ్రిని మించిన తనయుడు...




**-రెండ్రోజుల్లోనే చిరు రికార్డ్ బ్రేక్ చేసిన చరణ్...**

**హైదరాబాద్,** మెగా కుటుంబం మరోసారి సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. మెగాస్టార్ చిరంజీవి,మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ సినిమాలు, పాటలు, అప్‌డేట్స్‌తో అభిమానుల ఆనందం పీక్స్‌కి చేరుకుంది . అయితే ఈసారి తండ్రి కొడుకుల మధ్య యూట్యూబ్ రికార్డుల రేసు చర్చనీయాంశంగా మారింది. చిరంజీవి తాజా చిత్రం మనశంకర వరప్రసాద్ గారు చిత్రం నుంచి ఇటీవల విడుదలైన 'మీసాల పిల్ల' పాట సోషల్ మీడియాలో ట్రెండ్ సృష్టించింది. భీమ్స్ సిసిరోలియో స్వరపరిచిన ఈ ఎనర్జిటిక్ మెలోడీ కేవలం కొన్ని రోజుల్లోనే యూట్యూబ్‌లో 50 మిలియన్ వ్యూస్ సాధించి చార్ట్‌బస్టర్‌గా నిలిచింది. ఈ సాంగ్‌పై అభిమానులు చేసిన రీల్స్, షార్ట్ వీడియోలు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయ్యాయి. అయితే ఇప్పుడు ఆ రికార్డును కొడుకు రామ్ చరణ్ బీట్ చేయడం విశేషం. బుచ్చిబాబు సాన దర్శకత్వంలో రూపొందుతున్న 'పెద్ది' చిత్రం నుంచి విడుదలైన ఫస్ట్ సింగిల్ 'చికిరి చికిరి' అద్భుతమైన రెస్పాన్స్ సొంతం చేసుకుంది. ఏఆర్ రెహమాన్ స్వరపరిచిన ఈ పాట కేవలం రెండు రోజుల్లోనే 50 మిలియన్ వ్యూస్ దాటింది. 35 గంటల్లోనే ఈ ఘనత సాధించడం విశేషం. తెలుగు మాత్రమే కాకుండా నాలుగు భాషల్లో విడుదలైన ఈ వీడియో సాంగ్ యూట్యూబ్ ట్రెండింగ్ లిస్టుల్లో టాప్ ప్లేస్‌ను దక్కించుకుంది. మరోవైపు చిరంజీవి పాట మాత్రం తెలుగులో మాత్రమే లిరికల్ వీడియోగా విడుదలై, మూడు వారాల్లో 50 మిలియన్ వ్యూస్ సాధించింది. తండ్రి%-%కొడుకులిద్దరూ ఒక్కొక్కరుగా సోషల్ మీడియాలో ట్రెండ్ సెట్ చేస్తుండటంతో, అభిమానులు "మెగా మ్యూజిక్ ఫెస్టివల్ కొనసాగుతోంది" అంటూ కామెంట్లు చేస్తున్నారు. ఒకరిపై ఒకరు సెట్ చేస్తున్న ఈ రికార్డులు ప్రస్తుతం టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. ఈ రెండు చిత్రాలు బాక్సాఫీస్‌ని షేక్ చేయడం ఖాయం అంటున్నారు.

# "ది రాజా సాబ్" ఫస్ట్ సింగిల్‌పై క్లారిటీ



**-నవంబర్ మూడో వారం రిలీజ్!**

**హైదరాబాద్,** పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా, దర్శకుడు మారుతి తెరకెక్కిస్తున్న హారర్-కామెడీ "ది రాజా సాబ్" చిత్రంపై అంచనాలు రోజు రోజుకూ పెరుగుతున్నాయి. ముఖ్యంగా ఈ సినిమా నుండి ఫస్ట్ సింగిల్ ఎప్పుడు వస్తుందన్న దానిపై అభిమానుల మధ్య పెద్ద చర్చ జరుగుతోంది. దీనిపై చివరికి నిర్మాత ఎస్‌కేఎన్ స్పందించి క్లారిటీ ఇచ్చారు. ఎస్‌కేఎన్ వెల్లడించిన వివరాల ప్రకారం, ఫస్ట్ సింగిల్ విడుదలలో ఆలస్యం రావడానికి కారణం ఉత్తర భారత, తెలుగు మార్కెటింగ్ టీమ్‌ల మధ్య చర్చలు అని చెప్పారు. మొదటగా 'రెబెల్ సాబ్' అనే ఎనర్జిటిక్ సాంగ్‌ను ముందుగా విడుదల చేయాలని అనుకున్నా, ఉత్తర భారత పంపిణీదారులు మాత్రం ముందుగా మెలోడి సాంగ్ రిలీజ్ చేయాలని సూచించారని తెలిపారు. ఈ భిన్నాభిప్రాయాల వల్లే చిన్న ఆలస్యం జరిగిందని అన్నారు. దక్షిణ భారత మార్కెట్లో సాధారణంగా లిరికల్ వీడియోలు మాత్రమే రిలీజ్ చేసి, పూర్తి సాంగ్ వీడియోలను థియేటర్స్‌లో చూపిస్తారని, కానీ ఉత్తర భారత మార్కెట్లో మాత్రం పూర్తి వీడియో సాంగ్స్ ముందుగానే విడుదల చేస్తారని ఎస్‌కేఎన్ వివరించారు. ఇందుకే ఆలస్యం జరిగుతుందని తెలియజేశారు. "ది రాజా సాబ్"లో ఐటెమ్ సాంగ్ ఉండదని, అయితే ఒక పాపులర్ హిందీ సాంగ్‌ను రీమిక్స్ వెర్షన్‌గా తీస్తున్నామని నిర్మాత తెలిపారు. ప్రతి సాంగ్ రిలీజ్ మధ్య 10 14 రోజుల గ్యాప్ ఇస్తారని, ఇలా చేయడం వల్ల ప్రేక్షకులు ప్రతి సాంగ్‌ను మంచి మ్యూజిక్ అనుభవంతో ఆస్వాదించగలరని చెప్పారు. ఎస్‌కేఎన్ ప్రకారం, ఫస్ట్ సింగిల్ నవంబర్ మూడో లేదా నాలుగో వారంలో విడుదల కానుంది. ఆ తర్వాత సినిమా ప్రమోషన్లు డిసెంబర్ చివరి వరకు కొనసాగుతాయి. ఈ క్రమంలో "ది రాజా సాబ్" ను 2026 జనవరి 9న, సంక్రాంతి సీజన్‌లో గ్రాండ్‌గా రిలీజ్ చేయడానికి టీమ్ సన్నాహాలు చేస్తోంది. మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తున్నారు. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. మొత్తానికి, "ది రాజా సాబ్" ఫస్ట్ సింగిల్‌పై ఉన్న ఆసక్తి మరింత పెరిగింది. నిర్మాత ఎస్‌కేఎన్ ఇచ్చిన తాజా అప్‌డేట్‌తో అభిమానులు ఊరట చెందారు. మెలోడి సాంగ్ రూపంలో రాబోయే ఈ ఫస్ట్ సింగిల్, ప్రభాస్ మ్యూజిక్ జర్నీకి కొత్త ఛాప్టర్‌గా నిలిచే అవకాశముంది.


# చెన్నై మాస్టర్ స్కెచ్ కట్‌చేస్తే...



**–ఊహించని షాకిచ్చిన గుజరాత్...**

**న్యూఢిల్లీ,**ఐపీఎల్ 2026 మినీ వేలానికి సమయం దగ్గరపడుతున్న కొద్దీ, ఆటగాళ్ల మార్పిడి (ట్రేడింగ్) గురించి ఊహాగానాలు జోరందుకున్నాయి. ఈ ట్రేడ్ విండోలో అత్యధికంగా చర్చకు వచ్చిన అంశం.. తమిళనాడుకు చెందిన ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ ను చెన్నై సూపర్ కింగ్స్ జట్టులోకి తీసుకురావడం. అయితే, తాజాగా అందిన సమాచారం ప్రకారం, సుందర్‌ను వదులుకోవడానికి గుజరాత్ టైటాన్స్ యాజమాన్యం, ప్రధాన కోచ్ ఆశిష్ నెహ్రా నిరాకరించడంతో సీఎస్కే ప్రయత్నాలు ఫలించలేదు.సుందర్‌పై చెన్నై ఆసక్తి ఎందుకు?చెన్నై సూపర్ కింగ్స్, రవిచంద్రన్ అశ్విన్ ఐపీఎల్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత, ఆయన స్థానాన్ని భర్తీ చేసేందుకు సరైన భారతీయ స్పిన్ ఆల్‌రౌండర్ కోసం తీవ్రంగా గాలిస్తోంది. వాషింగ్టన్ సుందర్ ఆఫ్‌స్పిన్నర్, పవర్‌ప్లేలో అద్భుతంగా బౌలింగ్ చేయగలడు. అంతేకాకుండా, లోయర్ ఆర్డర్‌లో లేదా అవసరమైతే ఓపెనర్‌గా కూడా వేగంగా పరుగులు చేయగల సత్తా అతనికి ఉంది.అలాగే, సుందర్ తమిళనాడు ఆటగాడు కావడంతో, చెన్నై పిచ్‌లపై అతనికి మంచి అనుభవం ఉంది.రవిచంద్రన్ అశ్విన్ రిటైర్మెంట్‌తో ఖాళీ అయిన సీనియర్ భారతీయ స్పిన్నర్ పాత్రకు సుందర్ సరిగ్గా సరిపోతాడని సీఎస్కే భావించింది.దీంతో, సుందర్‌ను ట్రేడింగ్ ద్వారా రూ. 3.2 కోట్లకు (గుజరాత్ టైటాన్స్ అతన్ని కొనుగోలు చేసిన ధర) కొనుగోలు చేయడానికి చెన్నై సూపర్ కింగ్స్ ప్రయత్నించినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.ట్రేడ్ డీల్‌ను నిరాకరించిన గుజరాత్ టైటాన్స్..వాషింగ్టన్ సుందర్‌ను తమ జట్టులోకి తీసుకోవాలని చెన్నై సూపర్ కింగ్స్ చేసిన ప్రతిపాదనను గుజరాత్ టైటాన్స్ తిరస్కరించింది. ఇందుకు ప్రధాన కారణం, కోచ్ ఆశిష్ నెహ్రా తీసుకున్న నిర్ణయమే.గుజరాత్ టైటాన్స్ ప్రధాన కోచ్ ఆశిష్ నెహ్రా, వాషింగ్టన్ సుందర్‌పై బలమైన నమ్మకం ఉంచారు. అతను భవిష్యత్తులో గుజరాత్ టైటాన్స్ ప్రణాళికల్లో కీలక పాత్ర పోషిస్తాడని నెహ్రా భావిస్తున్నారు.గత ఐపీఎల్ సీజన్‌లో సుందర్‌కు గుజరాత్ తరపున కేవలం 6 మ్యాచ్‌ల్లోనే అవకాశం దక్కినప్పటికీ, ఆ తర్వాత అతను భారత జట్టులో అన్ని ఫార్మాట్లలో రాణిస్తున్నాడు. ముఖ్యంగా, బ్యాటింగ్‌లో అతని మెరుపు ప్రదర్శనలు (ముఖ్యంగా ఆస్ట్రేలియాపై చేసిన మెరుపు ఇన్నింగ్స్) అతని విలువను అమాంతం పెంచాయి.తాము భారీగా పెట్టుబడి పెట్టిన, అన్ని ఫార్మాట్లలో నిరూపించుకుంటున్న కీలక ఆటగాడిని వదులుకోవడానికి గుజరాత్ టైటాన్స్ యాజమాన్యం సుముఖత వ్యక్తం చేయలేదు. ఈ విషయాన్ని నెహ్రా.. సీఎస్కే యాజమాన్యానికి స్పష్టంగా చెప్పినట్లు సమాచారం.సీఎస్కేకు ఎదురుదెబ్బ..గుజరాత్ టైటాన్స్ నిర్ణయంతో, వాషింగ్టన్ సుందర్‌ను ఇంటికి (చెన్నైకి) తీసుకురావాలనే చెన్నై సూపర్ కింగ్స్ ఆశలు ప్రస్తుతానికి గల్లంతయ్యాయి. దీంతో, అశ్విన్ స్థానాన్ని భర్తీ చేయడానికి, తమ స్పిన్ విభాగాన్ని బలోపేతం చేయడానికి సీఎస్కే ఇప్పుడు మినీ వేలంలో కొత్త వ్యూహాలతో ముందుకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది.

# టీ20 వరల్డ్‌కప్ ఫైనల్స్ అక్కడే..




**–సెమీస్ వెన్యూపై ఫుల్ క్లారిటీ...**

**న్యూఢిల్లీ,** టీ20 ప్రపంచకప్ 2026కి భారతదేశం ఆతిథ్యం ఇవ్వనుంది. గత సంవత్సరం బార్బడోస్‌లో దక్షిణాఫ్రికాపై 7 పరుగుల తేడాతో ఉత్కంఠభరిత విజయంతో టీ20 ప్రపంచకప్‌ను చేజిక్కించుకున్న భారత్, ఇప్పుడు డిఫెండింగ్ ఛాంపియన్‌గా మైదానంలో అడుగుపెట్టనుంది. ఈ సారి టోర్నమెంట్‌ను భారత్, శ్రీలంకలు సంయుక్తంగా ఆతిథ్యమిస్తుండగా, అభిమానుల్లో ఉత్సాహం ఇప్పటికే ఊపందుకుంది.నేషనల్ మీడియాలో రిపోర్ట్ ప్రకారం ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ మైదానం అయిన అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ ఈ టోర్నమెంట్ ఓపెనింగ్ మ్యాచ్, ఫైనల్ మ్యాచ్‌లకు వేదిక కానుంది. మరోవైపు, ముంబయి వాంఖడే స్టేడియం ఒక సెమీఫైనల్ మ్యాచ్‌కు ఆతిథ్యమివ్వనుందని తెలుస్తోంది.పాకిస్తాన్ జట్టు సెమీ ఫైనల్‌కి అర్హత సాధిస్తే ఆ మ్యాచ్ కొలంబోలో జరగనుందని కూడా ఆ రిపోర్ట్‌లో పేర్కొన్నారు. ప్రత్యర్థి భారత్ అయినా కూడా అదే ప్రదేశం వేదిక అవుతుంది. భారతదేశంలో జరగబోయే ఇతర మ్యాచ్‌లు ఢిల్లీ, చెన్నై, కోల్‌కతా మైదానాల్లో జరగనున్నాయని సమాచారం. గత ఏడాది వన్డే ప్రపంచకప్ ఫైనల్ కూడా ఇదే అహ్మదాబాద్ మైదానంలో భారత్ ఆస్ట్రేలియా జట్ల మధ్య జరిగింది. లక్షమందికిపైగా ప్రేక్షకుల సామర్థ్యం కలిగిన ఈ మైదానం మరోసారి ప్రపంచం దృష్టిని ఆకర్షించనుంది.అయితే, బెంగళూరు మాత్రం ఈ జాబితాలో లేకపోవడం గమనార్హం. జూన్‌లో ఆర్సీబీ ఐపీఎల్ విక్టరీ పరేడ్ సందర్భంగా చిన్నస్వామి స్టేడియం వద్ద తొక్కిసలాట ఘటన చోటుచేసుకుంది. ఆ తర్వాత అవసరమైన అనుమతులు రాకపోవడంతో కర్ణాటక క్రికెట్ సంఘం నుంచి ఆ మైదానాన్ని తొలగించినట్టు సమాచారం. ఆ ఘటనలో 11 మంది ప్రాణాలు కోల్పోయారు, అప్పటి నుంచి అక్కడ అంతర్జాతీయ మ్యాచ్‌లు జరగలేదు.ఇక శ్రీలంకలోని మూడు వేదికల్లో మ్యాచ్‌లు నిర్వహించే ప్లాన్‌లో ఐసీసీ ఉంది. కొలంబో వేదికగా కీలక మ్యాచ్‌లు జరిగే అవకాశం ఉంది. పాకిస్తాన్ జట్టు ఫైనల్‌కి చేరితే, ఆ ఫైనల్ మ్యాచ్ శ్రీలంకలోనే జరగనుంది. ఐసీసీ, బీసీసీఐ, పీసీబీ మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం 2027 వరకు భారత్ పాకిస్తాన్ జట్లు తటస్థ వేదికల్లోనే మ్యాచ్‌లు ఆడనున్నాయి, ఆ ఒప్పందం ఈ టోర్నమెంట్‌కి కూడా వర్తిస్తుంది.

# టీమిండియా స్క్వాడ్‌లో ఆ ముగ్గురి ఫేవరెట్స్‌నేనా?



**న్యూఢిల్లీ,**నవంబర్ 14 నుంచి దక్షిణాఫ్రికాతో స్వదేశంలో టీమిండియా రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్ కోసం భారత జట్టును ప్రకటించిన సంగతి తెలిసిందే. కెప్టెన్ గిల్, కోచ్ గౌతమ్ గంభీర్, చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ లకు ఇష్టమైన ఆటగాళ్లను మాత్రమే స్క్వాడ్‌లో చేర్చారంటూ సోషల్ మీడియాలో వార్తలు వినిపిస్తున్నాయి. వీళ్లకు ఇష్టమైన ఆటగాళ్లు ఎవరో ఓసారి చూద్దాం..ఓపెనింగ్ జోడీపై నమ్మకం, జైస్వాల్, రాహుల్ పై అధిక అంచనాలు..భారత జట్టు ఓపెనింగ్ బాధ్యతలు మరోసారి యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్ భుజాలపై పడనున్నాయి. ఈ ఇద్దరు బ్యాట్స్‌మెన్స్ ఇటీవల అద్భుతమైన ఫామ్‌లో ఉన్నారు. స్వదేశీ పరిస్థితులలో పరుగులు చేసిన అనుభవాన్ని కలిగి ఉన్నారు.ప్రారంభ ఇన్నింగ్స్ తర్వాత, కెప్టెన్ శుభ్‌మాన్ గిల్, సాయి సుదర్శన్, దేవ్‌దత్ పడిక్కల్, వైస్–కెప్టెన్ రిషబ్ పంత్ మిడిల్ ఆర్డర్‌కు స్థిరత్వంతోపాటు, దృఢత్వాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నారు. కోల్‌కతా స్పిన్–ఫ్రెండ్లీ పిచ్‌లను పరిగణనలోకి తీసుకుంటే, ఈ బ్యాటింగ్ లైనప్ బాగా సమతుల్యంగా పరిగణిస్తున్నారు. వీరు ప్రత్యర్థి బౌలర్లకు సవాలుగా మారవచ్చు.వైస్ కెప్టెన్ రిషబ్ పంత్ రీఎంట్రీ..భారత క్రికెట్ (టీం ఇండియా)లో అత్యంత ఉత్సాహభరితమైన ఆటగాళ్లలో ఒకరైన రిషబ్ పంత్ టెస్ట్ క్రికెట్‌లో అద్భుతమైన పునరాగమనం చేయబోతున్నాడు. ఇంగ్లాండ్ పర్యటనలో తీవ్రమైన గాయం తర్వాత ఇది అతని తొలి అంతర్జాతీయ సిరీస్ అవుతుంది. సెలెక్టర్లు అతనిపై పూర్తి విశ్వాసం ఉంచి, అతన్ని జట్టు వైస్ కెప్టెన్‌గా నియమించారు.గాయం నుంచి కోలుకున్న తర్వాత, పంత్ దక్షిణాఫ్రికా ఏతో జరిగిన మ్యాచ్‌లో అద్భుతంగా బ్యాటింగ్ చేసి 90 పరుగులు చేశాడు. ఇది అతని ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంచింది.అతని పునరాగమనం టీం ఇండియా బ్యాటింగ్, వికెట్ కీపింగ్ లైనప్ రెండింటినీ బలోపేతం చేసింది. ఇటీవల వికెట్ కీపర్‌గా పనిచేసిన ధ్రువ్ జురెల్ ఇప్పుడు ఈ సిరీస్‌లో బ్యాట్స్‌మన్‌గా జట్టులో భాగం కానున్నాడు.బౌలింగ్ విభాగంలోకి ఆకాశ్‌దీప్ ప్రవేశించాడు. దీంతో నలుగురు స్పిన్నర్లతో కలయిక బాగుంటుంది. బౌలింగ్ విభాగంలో స్వల్ప మార్పులు చేశారు. సెలెక్టర్లు బౌలింగ్ విభాగంపై తమ నమ్మకాన్ని నిలుపుకున్నారు. దేశీయ క్రికెట్‌లో, ఇండియా ఏ తరపున స్థిరమైన ప్రదర్శనలతో ఆకట్టుకున్న ఆకాష్‌దీప్‌ను ప్రసిద్ధ్ కృష్ణ స్థానంలో జట్టులోకి తీసుకున్నారు.జస్ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్, ఆకాశ్‌దీప్ సింగ్ ఫాస్ట్ బౌలింగ్ బాధ్యతలు నిర్వర్తిస్తారు. స్పిన్ విభాగంలో రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్ ఉన్నారు. నలుగురు స్పిన్నర్లు ఉండటం వల్ల జట్టుకు పిచ్, పరిస్థితుల ఆధారంగా సమతుల్య కలయికను సృష్టించే వెసులుబాటు లభిస్తుంది.దక్షిణాఫ్రికాతో జరిగే మ్యాచ్‌లో భారత జట్టు ఎలా ఉండనుందంటే..శుభమన్ గిల్ (కెప్టెన్), రిషబ్ పంత్ (వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, దేవదత్ పడిక్కల్, ధ్రువ్ జురెల్, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, జస్ప్రీత్ బుమ్రా, అక్షర్ పటేల్, నితీష్ కుమార్ రెడ్డి, మహ్మద్ సిరాజ్, కుల్‌దీప్ యాదవ్, ఆకాష్ దీప్.

# రోహిత్ శర్మ బుర్రపాడు స్వాప్...

**–హెడ్‌ని ఇచ్చి హిట్ మ్యాన్‌ని తెచ్చుకునే ప్లాన్‌లో సన్‌రైజర్స్!**

**న్యూఢిల్లీ** ఐపీఎల్ 2026 ప్రారంభానికి ముందు ఆయా ఫ్రాంఛైజీలు భారీ భారీ మార్పులు చేయడానికి సిద్ధమవుతున్నాయి. ఇప్పటికే సంజు శాంసన్, రవీంద్ర జడేజా వంటి ప్లేయర్లు ఫ్రాంఛైజీలు మారుతున్నట్లు వార్తలు వస్తున్న సమయంలో.. తాజాగా రోహిత్ శర్మ న్యూస్ బాగా వైరల్ అవుతోంది. మొన్నటికి మొన్న హిట్ మ్యాన్ కోసం కోల్‌కతా భారీ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు



వార్తలు వినిపించగా.. ఇప్పుడు సన్‌రైజర్స్ భారీ స్వాప్ చేసుకునేందుకు సిద్ధమయినట్లు నెట్టింట రూమర్స్ వినిపిస్తున్నాయి.ముంబై ఇండియన్స్ హిస్టరీలో రోహిత్ శర్మ శకం ఓ వెలుగు వెలిగింది. రోహిత్ కెప్టెన్సీలో ఏకంగా ఐదు ఐపీఎల్ ట్రోఫీలను ముంబై సొంతం చేసుకుంది. సచిన్ టెండూల్కర్, మహేల జయవర్దనే, రికీ పాంటింగ్ వంటి హేమాహేమీలకు సైతం అందని ఆ ఐపీఎల్ ట్రోఫీని హిట్ మ్యాన్ సారథ్యంలో ముంబై దక్కించుకుంది. 2013, 2015, 2017, 2019, 2020లో రోహిత్ శర్మ కెప్టెన్సీలో ముంబై ఇండియన్స్ ఐదు ట్రోఫీలను గెలుచుకుంది.ఐపీఎల్ 2023 తర్వాత నుంచి రోహిత్‌ను పక్కకు తప్పించి ఆ కెప్టెన్సీ పగ్గాలను హార్దిక్ పాండ్యాకు అప్పగించారు. అంతకు ముందు గుజరాత్ టైటాన్స్‌ను వరుసగా రెండు సార్లు ఐపీఎల్ ఫైనల్‌లో నిలిపి ఒకసారి విన్నర్, మరోసారి రన్నరప్‌గా నిలిపిన హార్దిక్.. ముంబై పగ్గాలు చేపట్టాక పెద్దగా రాణించలేకపోయాడు. ఇదే క్రమంలో రోహిత్ శర్మ అభిమానులు కూడా హార్దిక్, ముంబై మేనేజ్‌మెంట్‌పై గుర్రుగా ఉన్నారు.గత సీజన్‌లో రోహిత్ శర్మను కొన్ని మ్యాచ్‌లు పక్కన కూడా పెట్టారు. మిగతా మ్యాచ్‌లలో ఇంపాక్ట్ ప్లేయర్‌గా బరిలోకి దిగారు. దాంతో రోహిత్‌ను ఫ్రాంఛైజీ మారాలంటూ అభిమానులు రిక్వెస్ట్ కూడా చేశారు. అయితే, ఐపీఎల్ 2026 ప్రారంభానికి ముందు జరిగే ట్రేడ్, స్వాప్‌లలో హిట్ మ్యాన్ పేరు కూడా వినిపిస్తోంది.ఒకప్పటి హైదరాబాద్ ఐపీఎల్ టీమ్ అయిన దక్కన్ ఛార్జస్‌తోనే రోహిత్ ఐపీఎల్ ఎంట్రీ ఇచ్చాడు. దాంతో ఇప్పుడు మళ్లీ కూడా రోహిత్‌ను అదే హైదరాబాద్‌లోకి తీసుకోవడానికి సన్‌రైజర్స్ ప్రయత్నాలు చేస్తున్నట్లు రూమర్స్ వినిపిస్తున్నాయి. రోహిత్ శర్మ మాతభాష కూడా తెలుగే కావడంతో ఆ రూమర్స్ మరింత బలం చేకూరుతున్నాయి.డేంజరస్ ట్రావిస్ హెడ్‌ను ముంబైకి అప్పగించి, హిట్ మ్యాన్ రోహిత్ శర్మను సన్‌రైజర్స్‌లోకి తెచ్చుకోవాలని చూస్తున్నట్లు సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అవుతున్నాయి. ఒకవేళ అదేగనుక జరిగితే శర్మాలతో సన్‌రైజర్స్ ఓపెనింగ్ పెయిర్ మరింత స్ట్రాంగ్ అయ్యే అవకాశం ఉంది. ఈ విషయంపై ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటన మాత్రం రాలేదు. మరికొద్ది రోజుల్లో ఐపీఎల్ 2026 వేలం జరగనుండటంతో హిట్‌మ్యాన్ – హెడ్ స్వాప్ మరింత ఆసక్తికరంగా మారింది.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com